**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 185 | volume: 1, Issue: 185 | సోమవారం 02 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## వికసిత భారత్ 2047కు దారి చూపే బడ్జెట్ మోదీ



**న్యూఢిల్లీ:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్-2026పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల జల్లు కురిపించారు. ఇది మనం కలగంటున్న వికసిత భారత్ 2047 లక్ష్యానికి సరైన దిశను చూపే బడ్జెట్‌గా మోదీ అభివర్ణించారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ బడ్జెట్ చారిత్రాత్మకమని ఆయన వ్యాఖ్యానించారు. తాజా బడ్జెట్‌పై ప్రధాని ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. ఈ వీడియోలో బడ్జెట్‌పై తన అభిప్రాయాలను వెల్లడించారు. “ఈ బడ్జెట్ దేశంలోని మహిళా శక్తికి, మహిళల సాధికారతకు ప్రతిబింబం. మహిళా ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించారు” అని మోదీ పేర్కొన్నారు. ఇది మహిళల పాత్రకు ఇచ్చిన గౌరవమని ఆయన అన్నారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే భారత ఆకాంక్షలకు అనుగుణంగా ఈ బడ్జెట్ రూపొందిందని ప్రధాని తెలిపారు. 140 కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ఇది ప్రతిబింబమని చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మాత్రమే కాకుండా, ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ నిలవాలని ప్రజలు కోరుకుంటున్నారని మోదీ వ్యాఖ్యానించారు. వికసిత భారత్ 2047కు ఈ బడ్జెట్ మార్గనిర్దేశం చేస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. కొత్త అవకాశాలకు ఇది రహదారిలాంటిదని, ప్రజల ఆకాంక్షలు కార్యరూపం దాల్చేలా భారత భవిష్యత్‌ను బలోపేతం చేస్తుందని అన్నారు. మూలధన వ్యయం, ఆర్థిక వృద్ధి మధ్య సమతుల్యతను పాటించిన బడ్జెట్‌గా దీన్ని మోదీ అభివర్ణించారు.

## 2026-27 కేంద్ర బడ్జెట్: అభివృద్ధికి బాటలు, ఆశలకు మోతాదు




**న్యూఢిల్లీ:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. మొత్తం వ్యయాన్ని రూ. 53.47 లక్షల కోట్లుగా అంచనా వేస్తూ, ఆర్థిక లోటును జీడీపీలో 4.3 శాతానికి పరిమితం చేయడం ద్వారా ఆర్థిక క్రమశిక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చింది. భారీ సంస్కరణలు లేకపోయినా, స్థిరమైన వృద్ధికి దోహదపడే విధంగా బడ్జెట్ రూపకల్పన జరిగిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ బడ్జెట్‌లో మూలధన వ్యయానికి రూ. 12.21 లక్షల కోట్లను కేటాయిస్తూ మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం స్పష్టమైన దృష్టి పెట్టింది. రక్షణ రంగానికి భారీ నిధులు కేటాయించడంతో పాటు, రైల్వే భద్రత, కొత్త రైలు మార్గాలు, మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. ఉపాధి హామీ పథకానికి ప్రత్యామ్నాయంగా ‘విబిరామ్-జి’ పథకాన్ని ప్రకటించడం ద్వారా ఉపాధి సృష్టిపై కొత్త దృక్పథాన్ని చూపినట్లు ప్రభుత్వం పేర్కొంది. పన్నుల విషయంలో ఆదాయపు పన్ను శ్లాబుల్లో పెద్ద మార్పులు చేయకుండా, కొత్త ఐటి పన్నును ఏప్రిల్ 1 నుంచి అమలు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. డిజిటల్, క్లౌడ్ రంగాల అభివృద్ధికి ఊతమిస్తూ డేటా సెంటర్లకు 2047 వరకు పన్ను మినహాయింపులు ప్రకటించారు. మొత్తం మీద ఈ బడ్జెట్ పెద్ద సంచలనాలకన్నా, మౌలిక వసతులు, ఆర్థిక స్థిరత్వం, దీర్ఘకాలిక అభివృద్ధిపై దృష్టి పెట్టిన సాదాసీదా బడ్జెట్‌గా ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## బలూచిస్తాన్ కాల్పులు భారత్‌పై ఆరోపణలు



**బలూచిస్తాన్:** పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ ప్రాంతంలో బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ తిరుగుబాటుదారులు, పాకిస్తాన్ సైన్యం మధ్య శనివారం తీవ్ర కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 92 మంది ఉద్యమకారులు, 15 మంది పాకిస్తాన్ పౌరులు మృతి చెందినట్లు పాక్ అధికారులు వెల్లడించారు. ఈ కాల్పుల నేపథ్యంలో బలూచిస్తాన్ ప్రాంతమంతా ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటన వెనుక భారత్ హస్తం ఉందంటూ పాకిస్తాన్ ఆరోపణలు చేసింది. పాక్ మంత్రి మోహ్సిన్ నఖ్వీ ఈ ఆరోపణలు చేస్తూ, బీఎల్ఏ దాడులకు భారత్ మద్దతు ఇస్తోందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు దౌత్యపరంగా తీవ్ర చర్చకు దారి తీశాయి. అయితే ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా తిప్పికొట్టింది. ఈ మేరకు భారత విదేశీ వ్యవహారాల శాఖ ఆదివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఆధారాలు లేకుండా భారత్‌పై పాక్ చేస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నామని స్పష్టం చేసింది. తమ దేశంలో జరిగిన హింసాత్మక ఘటనలకు భారత్‌ను బాధ్యులను చేయడం పాకిస్తాన్‌కు అలవాటుగా మారిందని పేర్కొంది. తమ సొంత వైఫల్యాలు, అంతర్గత సమస్యలను కప్పిపుచ్చుకోవడానికే పాకిస్తాన్ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని భారత్ వ్యాఖ్యానించింది. బలూచిస్తాన్ ప్రాంతంలో ప్రజలు లేవనెత్తుతున్న డిమాండ్లపై దృష్టి పెట్టకుండా, అణచివేత, హింస, మానవ హక్కుల ఉల్లంఘనలు కొనసాగుతున్నాయని గుర్తుచేసింది. ఇదిలా ఉండగా, బీఎల్ఏ శనివారం బలూచిస్తాన్‌లోని 14 పట్టణాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించినట్లు ప్రకటించింది. ఈ ఘటనల అనంతరం కూడా పాక్ సైన్యం, బీఎల్ఏ మధ్య కాల్పులు కొనసాగుతున్నట్లు సమాచారం.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి పొన్నం ప్రభాకర్



**మహబూబాబాద్:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని, అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులు గెలిచేలా నేతలంతా సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, ఇల్లందు, కేసముద్రం మున్సిపాలిటీలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు మురళీ నాయక్, కోరం కనకయ్య, డీసీసీ అధ్యక్షులు ఉమా మురళీ నాయక్, దేవి ప్రసన్నతో పాటు ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో పని చేయాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. ఏకాభిప్రాయం లేని వార్డుల విషయంలో ముఖాముఖి చర్చలు జరిపి, సర్వేల ఆధారంగానే పార్టీ టికెట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆయన కోరారు. మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి కీలకమైనవని, క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని నిరూపించాల్సిన అవసరం ఉందని అన్నారు. పొత్తులో భాగంగా సీపీఐ పోటీ చేస్తున్న స్థానాల్లో కాంగ్రెస్, సీపీఐ కలిసి పనిచేయాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. కూటమి ఐక్యతను కాపాడుతూ ముందుకు సాగాలని ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు. అలాగే మహబూబాబాద్, ఇల్లందు, కేసముద్రం మున్సిపాలిటీల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు డీసీసీ అధ్యక్షుల ద్వారా బి□ఫారాలు అందజేసినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేలా సమష్టిగా కృషి చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.

## సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో మేడారం మహాజాతర ఘన విజయం



**మేడారం:** మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఈ ఏడాది అత్యంత ఘనంగా, చరిత్రలో నిలిచిపోయే విధంగా విజయవంతంగా ముగిసిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. కోట్లాది మంది భక్తులు ఎలాంటి అసౌకర్యాలు ఎదుర్కోకుండా తల్లులను ప్రశాంతంగా దర్శించుకోవడం ప్రభుత్వ యంత్రాంగం సాధించిన గొప్ప విజయమని ఆమె పేర్కొన్నారు. తల్లుల వనప్రవేశం అనంతరం మేడారంలోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. జాతర నిర్వహణకు ముందే రూపొందించిన సమగ్ర ప్రణాళికలు, స్పష్టమైన వ్యూహాలు, శాఖల మధ్య సమన్వయంతో చేపట్టిన ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఫలించాయని మంత్రి సీతక్క తెలిపారు. రవాణా సౌకర్యాలు, వైద్య సేవలు, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్, అగ్నిమాపక, పోలీస్ భద్రత వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం వల్ల జాతర ఎక్కడా అంతరాయం లేకుండా సాగిందని వివరించారు. ఈ ఏడాది జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నూతనంగా చేపట్టిన అభివృద్ధి పనులు నిలిచాయని మంత్రి పేర్కొన్నారు. అమ్మవార్ల గద్దెల ప్రాంగణాలను మరింత సౌకర్యవంతంగా, శోభాయమానంగా తీర్చిదిద్దడం వల్ల భక్తులకు మెరుగైన అనుభూతి లభించిందని తెలిపారు. గద్దెల పరిసరాల్లో విస్తరణ, పాదచారులకు అనుకూల మార్గాలు, శాశ్వత మౌలిక వసతులు జాతర ప్రతిష్టను మరింత పెంచాయని అన్నారు. భక్తుల సహనం, సహకారం వల్లే మేడారం జాతర ఇంత ఘనంగా విజయవంతమైందని పేర్కొంటూ, సమ్మక్క□సారలమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

## హిందువులపై దాడుల నేపథ్యంలో బంగ్లాకు నిధుల కోత



**న్యూఢిల్లీ:** హిందువులు సహా మైనారిటీలపై దాడుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బంగ్లాదేశ్కు కేంద్ర ప్రభుత్వం గట్టి సంకేతం ఇచ్చింది. కేంద్ర బడ్జెట్- 2026-27లో బంగ్లాదేశ్‌కు అందిస్తున్న వార్షిక ఆర్థిక సాయాన్ని సగానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆదివారం పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో నిధుల కేటాయింపులను వెల్లడించారు. బంగ్లాదేశ్ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో గత కొన్ని ఏళ్ళుగా భారత్ ప్రతి ఏటా కోట్ల రూపాయల సహాయం అందిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో బంగ్లాకు రూ. 120 కోట్ల సాయం అందించగా, ఈసారి దాన్ని 50 శాతం తగ్గించి రూ. 60 కోట్లు మాత్రమే కేటాయించారు. బంగ్లాదేశ్‌లో ఇటీవల హిందువులపై వరుస దాడులు, ఆస్తుల ధ్వంసం, హత్యలు చోటుచేసుకోవడం ఈ నిర్ణయానికి నేపథ్యంగా మారినట్లు కేంద్ర వర్గాలు పేర్కొంటున్నాయి. గత ఏడాది చివరి నుంచి బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులు పెరిగిన విషయం తెలిసిందే. భారత ఎగుమతులు, ఇరాన్ వాణిజ్యానికి కీలకమైన ఈ పోర్టు అభివృద్ధిలో భారత్ కీలక భాగస్వామిగా ఉన్నప్పటికీ, అమెరికా విధించిన ఆంక్షల నేపథ్యంలో నిధుల కేటాయింపును నిలిపివేసినట్లు కేంద్ర వర్గాలు తెలిపాయి.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా...




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ఫిబ్రవరి.** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో భువనగిరి మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా యాట వెంకటేష్ బరిలో ఉన్నారు. మానవత్వంతో వార్డు ప్రజలకు అన్నివిధాల అండగా నిలుస్తూ వార్డు ప్రజల సమస్యలను తీర్చుతూ ఎల్లవేళలా 7వ వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు అందే విధంగా పాటు పడతానని మీ ఇంటి బిడ్డగా ఆదరించి గెలిపించి ఆశీర్వదించండి 7 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా యాట వెంకటేష్ వార్డు ప్రజలను కోరుతున్నారు. 7వ వార్డు ప్రజలు ఆశీర్వదించి తన కి అవకాశం ఇస్తే నిస్వార్థంగా సేవ చేస్తూ వార్డు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. స్వార్థం కోసం రాజకీయాల్లోకి రావడం లేదని నిష్పక్షపాతంగా ప్రజా Sach చేయాలనే దృడసంకల్పంతో ఎన్నికల బరిలో ఉంటున్నట్టు తెలిపారు.

# 18వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పిట్టల బాలరాజు ఇంటింటి ప్రచారం....




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి.** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ నగర పంచాయతీ వెనుక 18 వ వార్డుకాలనీ సమస్యలు తెలిసిన వ్యక్తిగా18 వార్డులో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికై వార్డ్ కౌన్సిలర్ గా మీ ముందుకు వస్తున్నానని పదవి కోసం కాదని , ప్రజలే ఊపిరిగా పనిచేస్తానని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాపై ఎంతో నమ్మకంతో 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా అవకాశం ఇచ్చారని 18వ వార్డు అభ్యర్థిగా నామినేషన్ వేసి మరల మీ మన్నలను పొందడానికి మీ ముందుకు వస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల రక్షణ నిలిచే పార్టీ అని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టడం దినికి నిదర్శనమే. భువనగిరి పట్టణ 18 వ వార్డులో విశాలమైన రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇంటింటికి మిషన్ భగీరథ వాటర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని , కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి జరుగుతుందని తనను ఆదరిస్తే18వ వార్డును మరింత అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతానని తెలిపారు. 18 వ వార్డులో ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి అని , ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ , ప్రజల అవసరాలను తీరుస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ తరపున తనకు బీఫామ్ రావడానికి ప్రధాన కారకులైన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేస్తునన్నారు. 18వ వార్డు ప్రజలందరూ తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పిట్టల బాలరాజు వార్డు ప్రజలను కోరారు.

# అభివృద్ధి బాధ్యత నాది అవకాశం ఇచ్చే బాధ్యత మీది...




**-నాయకునిగా కాదు మీ సేవకునిగా పని చేస్తా ఇండిపెండెంట్ అభ్యర్థి గీస మంజుల ఆనంద్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ఫిబ్రవరి.** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో భువనగిరి మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా గీస మంజుల ఆనంద్ బరిలో ఉన్నారు. మానవత్వంతో వార్డు ప్రజలకు అన్నివిధాల అండగా నిలుస్తూ వార్డు ప్రజల సమస్యలను తీర్చుతూ ఎల్లవేళలా 7వ వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా పాటుపడతానని మీ బిడ్డగా ఆదరించి గెలిపించి ఆశీర్వదించండి 7 వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థిగా గీస మంజుల ఆనంద్ వార్డు ప్రజలను కోరుతున్నారు. 7వ వార్డు ప్రజలు ఆశీర్వదించి తన కి అవకాశం ఇస్తే నిస్వార్థంగా సేవ చేస్తూ వార్డు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. స్వార్థం కోసం రాజకీయాల్లోకి రావడం లేదని Acceleration నిష్పక్షపాతంగా ప్రజా సేవ చేయాలనే దృడసంకల్పంతో ఎన్నికల బరిలో ఉంటున్నట్టు తెలిపారు.

# 2వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి షహనాజ్ సమీర్ ఇంటింటి ప్రచారం



**గజ్వేల్, ఫిబ్రవరి 02 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి షహనాజ్ సమీర్ ఆదివారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కౌన్సిలర్‌గా పనిచేసిన కాలంలో వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో సేవలు అందించానని, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేశానని గుర్తుచేశారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో, వారి ఆశీస్సులతో రెండవసారి అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. తమను గెలిపిస్తే, వార్డులోని పెండింగ్ సమస్యలను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గజ్వేల్ మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైనికుడు శ్రీనాథ్ కు ఆత్మీయ సత్కారం



**ఎల్లారెడ్డిపేట మండలం మన వార్త ప్రతినిధి ఫిబ్రవరి :01** ప్రతి పౌరుడు దేశ భక్తి కలిగి ఉండాలని, దేశాన్ని రక్షించే సైనికులను గౌరవించుకోవాలని, ఇండియన్ ఆర్మీలో విధులు నిర్వహిస్తూ స్వగ్రామం సింగారం వచ్చిన సందర్భంగా ఫిబ్రవరి 1 ఆదివారం రోజున తన స్వగృహంలో శ్రీనాథ్ ను ఆత్మీయంగా సత్కరించి యువత స్ఫూర్తిగా తీసుకోవాలనీ బాలసాహిత్య రచయిత డా.వాసరవేణి పర్శరాములు అన్నారు. సింగారం గ్రామానికి చెందిన గనగోని శ్రీనాథ్ 2018లో ఇండియన్ ఆర్మీలో ఉద్యోగం సాధించారనీ, 2020, 2021లో డిల్లీలో రాజ్పథ్ లో పరేడ్ లో పాల్గొన్నారనీ, ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్నారనీ,తన ప్రతిభను చాటారనీ ,ప్రస్తుతం ఆగ్రాలో కార్పోరల్ ర్యాంకులో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నారనీ, బాల్యంలో శ్రీనాథ్ కు ఓనమాలు దిద్దించాననీ, శిశ్యుడైనందుకు గర్వకారణం అన్నారు. సత్కారంలో డా.వాసరవేణి పర్శరాములు, వాసరవేణి జ్యోతి,గన్నగోని సతీష్, వి. దేవరాజు, వి.విజయ్, జి. బంటి, వై రాజు, వి.అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కుక్కదువ్వు సోమయ్య ఇంటింటి ప్రచారం....



**-కాంగ్రెస్ కు ఓటు వేద్దాం అభివృద్ధికి బాటేద్దాం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01 .** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ నగర పంచాయతీ వెనుక 7వ వార్డుకాలనీ సమస్యలు తెలిసిన వ్యక్తిగా 7వ వార్డులో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికై వార్డ్ కౌన్సిలర్ గా మీ ముందుకు వస్తున్నానని పదవి కోసం కాదని , ప్రజలే ఊపిరిగా పనిచేస్తానని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాపై ఎంతో నమ్మకంతో 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా అవకాశం ఇచ్చారని 7వ వార్డు అభ్యర్థిగా నామినేషన్ వేసి 15 సంవత్సరాల తరువాత మరల మీ మన్నలను పొందడానికి మీ ముందుకు వస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల రక్షణ నిలిచే పార్టీ అని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టడమే దినికి నిదర్శనమే. భువనగిరి పట్టణ 7వ వార్డులో విశాలమైన రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇంటింటికి మిషన్ భగీరథ వాటర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని , కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి జరుగుతుందని తనను ఆదరిస్తే 7వ వార్డును మరింత అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతానని తెలిపారు. 7వ వార్డులో ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి అని , ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ , ప్రజల అవసరాలను తీరుస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ తరపున తనకు బీఫామ్ రావడానికి ప్రధాన కారకులైన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేస్తునన్నారు. 7వ వార్డు ప్రజలందరూ తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పిట్టల బాలరాజు వార్డు ప్రజలను కోరారు.

# తెలుగు భాషపై అదుపుతప్పి,బూతులు మాట్లాడే వారి కోసం కొత్త చట్టం తేవాలి



**-అంబాటి రాంబాబు వ్యాఖ్యల్ని ఖండించిన డాక్టర్ రామనాథం...**

**మధిర, ఫిబ్రవరి 1(మనవార్త):** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలపై టీటిడిపి ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మధిర టిడిపి కార్యాలయంలో మల్లాది హనుమంతరావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకి సీఎం పదవిలో ఉన్న నారా చంద్రబాబుపై అసభ్య మాటలతో దూషించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. తెలుగు భాషపై అదుపుతప్పి, బూతులు మాట్లాడే వారి కోసం కొత్త చట్టం తేవాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు శేఖర్ బాబు,మండల అధ్యక్షులు మార్నీడి పుల్లారావు,టౌన్ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, కొణిజర్ల మండల టీడీపీ అధ్యక్షులు సుధాకరరావు శ్రీమతి మేడేపల్లి రాణి మధిర టౌన్ టీడీపీ కార్యదర్శి సట్టు వెంకటేశ్వరులు వంకాయలపాటి నాగేశ్వరరావు,మేడ వెంకటేశ్వరరావు,ములకలపల్లి వినయ్, గడ్డం రమేష్, చెరుకూరి కృష్ణారావు, పాల్గొన్నారు.

# కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

**-కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడం పట్ల మధిర మండలం సిరిపురం గ్రామం లో ప్రధాన రహదారి పై నిరసన తెలిపిన మధిర బీ.ఆర్.యస్ పార్టీ శ్రేణులు...**

**మధిర, ఫిబ్రవరి1(మనవార్త) :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మీద కేవలం రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే సిట్ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నారని మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు,



మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, రైతు బంధు సమితి మాజీ మండల కన్వీనర్ చావా వేణు అన్నారు. కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడం పట్ల ఆదివారం మధిర మండలం సిరిపురం గ్రామం లో ప్రదాన రహదారి పై బి ఆర్ ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న వేళ ప్రభుత్వ వైపల్యాలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు కేసీఆర్ కి సిట్ నోటీసులు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయమని ప్రశ్నిస్తుంటే అవి అమలు చేయలేక బీ.ఆర్.ఎస్ పార్టీ పై ఆ పార్టీ నాయకులు పై ఎదురుదాడి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నంబూరు శ్రీనివాసరావు,కటికల సత్యనారాయణ రెడ్డి, బొగ్గుల వీరారెడ్డి, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఇష్ట శేషగిరి కనకపుడి నరసింహారావు కనకపుడి పుల్లారావు, రామాల రాజశేఖర్, షేక్ సలీం, షేక్ పరుక్ పాషా ధరావత్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 01:** మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని బిఆర్ఎస్ పార్టీ పంచే డబ్బులు తీసుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటెయ్యాలని ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి కోరారు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో ఆదివారం ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటం ఏర్పాటుచేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు,బిఆర్ఎస్ పార్టీ వాళ్ళతో ఏమి ఒరిగేది ఏమి లేదని అన్నారు,అందరి లెక్క ఆయనను కూడా మూడు గంటలకు సిట్ అధికారులు విచారణ చేసి తీరుతారన్నారు,మున్సిపల్ ఎన్నికలలో తమ బండారం బయటపడుతుందనే ఉద్దేశంతోనే బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గ్రామ గ్రామానా ఆందోళన కార్యక్రమాలు చేపట్టినారన్నారు, ఈ విచారణ లో కేసీఆర్ కేటీఆర్ లు కేసులో ఇరుక్కోవడం ఖాయమన్నారు, మండలంలోని బొప్పాపురం గ్రామంలో గొర్రె తలకాయ, రాజన్నపేటలో కోడి తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దిష్టిబొమ్మను దహనం చేయడం ఇది బిఆర్ఎస్ పార్టీ నాయకుల అహంకారానికి నిదర్శనం అన్నారు, నిరసన తెలుపాలి కాని కించపరచడం పద్ధతి కాదన్నారు, ఫోన్ టాపింగ్ కేసులో కేసీఆర్ కేటీఆర్ ఎలా ఇరుక్కుపోతున్నారో అదే విధంగా ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసుల్లో నమోదు అయ్యి ఇరుక్కుపోతారని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల సభ్య లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మడి నర్సయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె సాహెబ్, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె గౌస్, పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,దండు శ్రీనివాస్, మండే శ్రీనివాస్ యాదవ్, నంది కిషన్, గొల్లపల్లి మల్లేశం, దేవరాజు, రవి మాదాసు బాబు, మహేందర్, లక్ష్మీనారాయణ రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇట్టి కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జాతీయ కథా పోటీల్లో వాసరవేణి శ్రీ వివేక్ రాసిన కథ ఎంపిక 'బాల చెలిమి'లో ప్రచురణ




**ఎల్లారెడ్డిపేట మండలం మన వార్త ప్రతినిధి ఫిబ్రవరి:01** రాజన్న సిరిసిల్ల జిల్లా,ఎల్లారెడ్డిపేట మండలం,సింగారం గ్రామానికి, చెందిన యువకుడు వాసరవేణి శ్రీ వివేక్,రాసిన "విజేత చిత్రకారుడు" కథను జాతీయ కథా పోటీల్లో ఎంపిక చేసి 'బాల చెలిమి' పత్రికలో ప్రచురించి అరుదైన గౌరవం కల్పించి ప్రశంసా పత్రం అందించారు. వివేక్ రాసిన50కి. పైగా కవితలు, 40కి పైగా కథలు, 100కు పైగా చిత్రాలు వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. పలువురి ప్రశంసలు, సత్కారాలు అందుకున్నారు.

# నేషనల్ బాక్సర్ గుడిసె శ్రీలేఖకు ఘన సన్మానంనేషనల్ బాక్సర్ గుడిసె శ్రీలేఖకు ఘన సన్మానం

**పెబ్బేరుఫిబ్రవరి01(మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు మండలం వైశాఖపూర్ గ్రామానికి చెందిన గుడిసె శ్రీలేఖ రాష్ట్రస్థాయి బాక్సింగ్ లో మరియు నేషనల్ బాక్సింగ్ లో మెడల్స్ సాధించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఆమెను తల్లిదండ్రులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావలి గోవిందు. ఉప సర్పంచ్ పెదెం తిరుపతి. కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు. వార్డు మెంబర్లు జి మధు. సి రామకృష్ణ. జి ఉషన్, బి యాదగిరి. తిరుపతయ్య. మాజీ వార్డు సభ్యులు. దినేష్. కాలనీవాసులు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.. అదేవిధంగాభవిష్యత్తులో శ్రీలేఖ మరెన్నో విజయాలు అందుకోవాలని అదేవిధంగా మన గ్రామానికి మంచి పేరు తీసుకుని రావాలని మనస్పూర్తిగా అభినందించారు.

## పేషెంట్లకు మందులు కుర్చీ చేతి కర్ర పంపిణీ




**ఎల్లారెడ్డిపేట మండలం మన వార్తా ప్రతినిధి ఫిబ్రవరి:01** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో అనారోగ్యం బారిన పడిన వృద్ధులకు షేక్ సమద్. ఆదివారం మందులు చేతి కర్ర కుర్చీని అందజేశారు ఈ సందర్భంగా సమద్. కొడుకు షేక్ అవేజ్. స్మారకార్థం వీటిని వృద్ధులకు పంపిణీ చేశారు ధర్పల్లి దేవయ్య. ధర్పల్లి ఆగయ్య. ధర్పల్లి లక్ష్మి. ధర్పల్లి దేవవ్వ. లకు వీటిని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య. ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్. వార్డు సభ్యులు జెల్ల రవి. మంతుర్తి దివ్యభారతి. మేసుకంటి సాయి కృష్ణ అనరాసి నర్సింలు ఆర్ఎంపీ డాక్టర్ సురేష్. పాల్గొన్నారు

## అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం

**– అంబటి రాంబాబు చంద్రబాబు నాయుడుకి బహిరంగ క్షమాపణ చెప్పాలి:మోరే ప్రభాకర్...**

**శంకరపట్నం:ఫిబ్రవరి01(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం కేశవపట్నం అంబేద్కర్ కూడలి వద్ద ఆదివారం పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులు మోరె ప్రభాకర్ ఆధ్వర్యంలో అంబటి రాంబాబు దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ,,రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజం,కానీ మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుని ఉద్దేశించి ఉపయోగించిన భాష అత్యంత హేయమైనదని అన్నారు.ఇది తెలుగు రాజకీయ సంస్కృతిని దిగజార్చేలా ఉందని,ముఖ్యమంత్రిని బూతులు మాట్లాడటం వ్యవస్థలను అగౌరవపరచడమేనని మండి పడ్డారు.ప్రజల మధ్యవిద్వేషాలను ప్రేరేపించేలా,శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా,అసభ్య పదజాలంతో మాట్లాడటం చట్టరీత్యా నేరమని,సమాజంలో ఇలాంటి ధోరణిని అరికట్టాలంటే,ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.తిరుమల కల్తీ నెయ్యి విషయాన్ని సైడ్ ట్రాక్ చేయాలనే ఉద్దేశంతో వైసీపీ నాయకుడు జగన్ ఆడిస్తున్న గేమ్ లో భాగంగానే అంబటి రాంబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిపై బూతుపురాణంతో రెచ్చిపోయాడని,ఈ విషయాన్ని సుమోటోగా తీసుకోని రాంబాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,షబీర్,కదిరె కొమురయ్య,వీరమల్లు,దాసారపు సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ శ్రేణులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..



**ఎల్లారెడ్డిపేట మండలం మన వార్తా ప్రతినిధి ఫిబ్రవరి:01**గొర్రె తలకాయను తగలబెట్టిన పార్టీ శ్రేణులు యాదవుల మనోభావాలు దెబ్బతిన్నాయని పోలీస్ స్టేషన్కు వెళ్లిన యాదవ సోదరులు గొల్ల కురుమల మనోభావాలను దెబ్బ తీసే విధంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యవహరించారాని, తమ పెంపకం చేస్తున్న గొర్రెను బలిచ్చి తలకాయను ఇవాళ దగ్ధం చేశారని మండల యాదవ సంఘం అధ్యక్షులు మండే శ్రీను యాదవ్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొప్పాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు. గొర్రె తలకాయను తగలబెట్టడం అవివేకమని తమ జాతిని అవమానపరిచారని నిప్పులు చెరిగారు. గొర్రె తలకాయను దగ్ధం చేసిన నాయకుల అందరిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని యాదవ సంఘం డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మొగుళ్ళ మధు యాదవ్. రవి యాదవ్.నాగరాజ్.మల్లేశం.ఎల్లయ్య. రాజయ్య యాదవ సోదరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం...

**–మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు...**

**రామాయంపేట ఫిబ్రవరి 1 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ రామయంపేట రెండు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటేయాలని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు, రామాయంపేట మున్సిపాలిటీలోని 5, 11, 12, వార్డులలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేయాలని, ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మైనంపల్లి హనుమంతరావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు, పలు వార్డులలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోయారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని మున్సిపల్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ అభ్యర్థన గెలిపించి మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకుంటే మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని మెదక్ రామయంపేట రెండు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన తెలిపారు, గత పది సంవత్సరాలలో జరగని అభివృద్ధి రెండు సంవత్సరాలలోనే చేసి చూపించడం జరిగిందని, కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యమని ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, గజవాడ నాగరాజు, పుష్పాంజలి రమేష్ రెడ్డి, డాకి శ్యామల స్వామి, పోచమ్మల నవనీత గణేష్, గజవాడ లావణ్య, దేమే యాదగిరి, రమేష్ రెడ్డి, మనోహరాబాద్ మైపాల్ రెడ్డి, కొలుకూరి రాజిరెడ్డి, మహేందర్ రెడ్డి, శివప్రసాద్, శ్రీధర్ రెడ్డి, ఎనిశెట్టి సంతోష్, రాజశేఖర్ రెడ్డి, చిరంజీవి, రాజాసింగ్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దుర్గమ్మ పాపమ్మ దేవాలయ వార్షికోత్సవ వేడుకలు...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 1 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం జంగారాయి గ్రామంలో దుర్గమ్మ పాపమ్మ దేవాలయం 11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు నేడు సామూహిక కుంకుమార్చన గణపతి హోమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ ఆవుల గోపాల్ రెడ్డి పూజారి లు మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలు ఈ గ్రామ ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలందరిపై ఉండాలని గ్రామమంతా కూడా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు, పౌర్ణమి రోజు అమ్మవారి పూజా కార్యక్రమాలు చేపడితే సకల. సంతోషాలు కలుగుతాయని అమ్మవారి కృపా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని వారు అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.

## కారు గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధికి బాట వేద్దాం....



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 18వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అందె శంకర్ అభివృదే లక్ష్యంగా వార్డు ప్రజల ఆశీస్సులతో వార్డులో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికై మీకు తెలిసిన వ్యక్తిగా వార్డు కౌన్సిలర్ గా మీ ముందుకు వస్తున్నానని , పదవి కోసం కాదు.. ప్రజలే ఊపిరిగా పనిచేస్తానని భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఎంతో నమ్మకంతో 18 వ కౌన్సిలర్ గా అభ్యర్థిగా అందె శంకర్ అనే నేను బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నిరుపేదలకు రక్షణగా నిలిచే పార్టీ అని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బిఆర్ఎస్ పార్టీ చేపట్టిందని అనడానికి అతిశయోక్తి లేదు. 18వ వార్డులో విశాలమైన రోడ్లు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , ఇంటింటికి మిషన్ భగీరథ వాటర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీతోనే పట్టణాలలో అభివృద్ధి జరుగుతుందని , తనను ఆదరిస్తే 18వ వార్డును మరింత అభివృద్ధి దిశగా.. ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. 18 వ వార్డులో ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి అని నని ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని తెలియజేసారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని , గత కెసిఆర్ ప్రభుత్వంలో బతుకమ్మ చీరలు , రైతుబంధు , రైతు బీమా కెసిఆర్ కిట్టు , కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలను అమలుపరచిన పార్టీగా బిఆర్ఎస్ ఉంటుందని , వచ్చే మూడేళ్ల తరువాత మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే పట్టణాలలో గ్రామాలలో కారే కావాలి..కెసిఆర్ ఏ రావాలని కోరుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 18 వ వార్డు ప్రజల అవసరాలను తీరుస్తానని హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీ తరఫున తనకు పి ఫాం రావడానికి సహకరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. 18వ వార్డు ప్రజలందరూ తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా 18 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అందే శంకర్ వార్డు ప్రజలను కోరారు.

## ఎన్నికల్లో వ్యూహాత్మంగా వ్యవహరించాలి



**– మానకొండూర్ ఎమ్మెల్యే: డాక్టర్ కవ్వంపల్లి...**

**మానకొండూర్:ఫిబ్రవరి01(మనవార్త ప్రతినిధి)** కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యకుడు,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఆదివారం ఎల్ఎండీ కాలనీలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యకుడు బండారి రమేశ్ అధ్యక్షతన జరిగిన మండల పార్టీ ముఖ్యనాయకుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,,కార్పొరేషన్ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని,గెలుపు కోసం అందరం కష్టపడి పని చేయడమే కాకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.8వ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా మనమంతా పని చేయాలన్నారు.ముఖ్యంగా ఆయన మద్దతుగా నిర్వహించే ప్రచార కార్యక్రమాల్లో మండలానికి చెందిన పార్టీశ్రేణులంతా పాల్గొనాలని ఆయన కోరారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ,,కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం వల్ల ప్రయోజనాలేమిటో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు.8వ డివిజన్ తో సహా కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఎన్నికల్లో ప్రత్యేక కార్యాచరణతో పని చేస్తేనే గెలుపు ఖాయమవుతుందన్నారు.8వ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి మాట్లాడుతూ,,ఎన్నికల ప్రచారంలో పార్టీ నాయకులు,కార్యకర్తలంతా భాగస్వాములు కావాలని కోరారు.ఎలాంటి భేషజాలు లేకుండా పార్టీ గెలుపు కోసం పని చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి,8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యకుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్,మాజీ డివిజన్ కార్పొరేటర్ సల్ల రవీందర్,పార్టీ నాయకులు కంది లక్ష్మినారాయణరెడ్డి,చిందం కిష్టయ్య,కంది అశోక్ రెడ్డి,దాసం నాగేందర్,జాప రాఘవరెడ్డి,జాప మల్లారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్,పొన్నాల సంపత్,శ్రీగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి,బుధారపు శ్రీనివాస్,చింతల లక్ష్మారెడ్డి,తమ్మనవేణి రాములు యాదవ్,ఐతం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాక్షస పాలన కొనసాగుతుంది..



**–మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి...**

**రామయంపేట ఫిబ్రవరి 1 ( మన వార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరిట రాక్షస పాలన కొనసాగుతుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. రామాయంపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాలు, 420 హమిలను అమలు చేయకుండా ప్రజలు నిలదీస్తారని డైవర్షన్ పాలిటిక్స్ నిర్వహిస్తున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. కేసీఆర్ వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, కేసీఆర్ ప్రజల కష్టాలు తీర్చారని తెలిపారు. కెసిఆర్ తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమని తెలంగాణ ఏర్పాటు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఎదిరించి తెలంగాణ సాధించిన మహా గొప్ప వ్యక్తి అని ఆమె అన్నారు. తెలంగాణ రైతుల కోసం ఇబ్బందులు లేకుండా ఎన్నో సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి 24 గంటలకు ఉచిత విద్యుత్ తో పాటు తాగునీరు సాగునీరు అందించే రైతులను ఆదుకున్న ఘనత కేసిఆర్ కే దక్కిందని ఆమె అన్నారు. ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా ఉంచి వృద్ధులకు మహిళలకు పెన్షన్ల రూపంలో ఆదుకోవడం జరిగిందని, ప్రజలకు కనీసం అభివృద్ధి పదాలు అందించలేని కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ఇబ్బందులు పెట్టేందుకే ఫోన్ టాపింగ్ అంటూ సీట్ నోటీసులు అందిస్తూ డైవర్షన్ పాలన కొనసాగిస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్, గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, సుభాష్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్నా రాస్తారోకో చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 1 ( మన వార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే ప్రస్తుతమున్న ముఖ్యమంత్రి మంత్రులు ఆ పదవులు దక్కేది కాదని కెసిఆర్ తోనే తెలంగాణ సాధ్యమైందని అలాంటి గొప్ప వ్యక్తికి సీట్ నోటీసులు ఇవ్వడం ఆ నోటీసులు ఎందుకు ఇస్తున్నారో కూడా చెప్పకపోవడం చాలా బాధాకరమని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి అన్నారు,తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు సీట్ నోటీసులు ఇవ్వడంతో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమాలు చేపట్టారు చిన్న శంకరంపేట మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో చేపట్టారు రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి ఈ ధర్నాలో పాల్గొన్నారు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టడంతో పెద్ద ఎత్తున వాహనాలు ఎక్కడికి కడ నిలిచిపోయాయి విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ నారాయణ గౌడ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులను సముదాయించి ఆందోళనను విరమింప చేశారు, ఈ సందర్భంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి మండల అధ్యక్షులు రాజులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా దోపిడి రాజం దొంగల రాజ్యం అరాచక పాలన నిరంకుశపాలన కొనసాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ నాయకుల పైన కార్యకర్తల పైన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన వ్యక్తిపై కేసు నమోదు చేస్తూ సీట్ నోటీసులు అందించడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి తో పాటు మండల అధ్యక్షులు రాజు, సర్పంచులు నరేష్, సిద్ధిరాములు, కృష్ణ గౌడ్, నాయకులు అంజిరెడ్డి, లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకటేశం, సుధాకర్ నాయక్, మహిపాల్ రెడ్డి, నాగరాజు బాగారెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## కెసిఆర్ కు సిట్ నోటీసు లు జారీ, రస్తా రోకో చేపట్టిన బీఆర్ఎస్ న్రాయకులు...

**నార్సింగి ఫిబ్రవరి 1 ( మన వార్త ప్రతినిధి)** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రం లో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టరు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మాజీ జెడ్పిటిసి కిష్టారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించి, 44వ జాతీయ రహదారి పై ధర్నా నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రధాన రహదారి మీదుగా ఎస్బిఐ బ్యాంక్ వరకు పార్టీ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం రహదారిపై బైఠాయించి పార్టీ కార్యకర్తలతో కలిసి ధర్నా రాస్తా రోకో చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ సబితా రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ సుజాత, వల్లభాపూర్ సర్పంచ్ జగన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు బాబు, ఉపాధ్యక్షుడు నవీన్, బీఆర్ఎస్ నాయకులు గౌండ స్వామి, యాదవ్, చత్రియ నాయక్, ఓం ప్రకాష్ యాదవ్, నరసింగరావు, రాజు, తదితరులు పాల్గొన్నారు,

# కేసీఆర్‌పై సిట్ నోటీసులు రాజకీయ కక్షసాధింపే

**- కేసీఆర్ తెలంగాణ గుండెల్లో చిరస్థాయి నాయకుడు...**

**గజ్వేల్ ఫిబ్రవరి 01 మన వార్త ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కి సిట్ నోటీసులు జారీ చేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కీసరి నరేశ్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఇది విచారణ పేరుతో సాగుతున్న రాజకీయ కక్షసాధింపు చర్యగా ఆయన అభివర్ణించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 8వ వార్డు ఆర్అండ్ఆర్ కాలనీ, పల్లెపహాడ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కీసరి నరేశ్ గౌడ్ మాట్లాడుతూ... కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే అచంచల సంకల్పంతో సుదీర్ఘ ఉద్యమం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. సాధించిన తెలంగాణను పదేళ్ల పాలనలో దేశానికే కాదు ప్రపంచానికీ చాటి చెప్పిన దూరదృష్టి గల నాయకుడని అన్నారు. సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, దళితబంధు వంటి పథకాల ద్వారా సబ్బండ వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన విజనరీ నాయకుడిపై ఇప్పుడు విచారణల పేరుతో నోటీసులు ఇవ్వడం దురుద్దేశపూరిత రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తమ పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కేసీఆర్‌పై కక్షసాధింపు రాజకీయాలకు దిగుతోందని మండిపడ్డారు. ఇది విచారణ కాదుడ ప్రతీకారం. ఇది న్యాయం కాదుడ రాజకీయ దురుద్దేశం అని స్పష్టం చేశారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని, నోటీసులతో గానీ బెదిరింపులతో గానీ తెలంగాణ చరిత్రను చెరిపేయలేరని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించే ప్రతి ప్రయత్నానికీ ప్రజలే తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయాలు సాధిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి ఈ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుగులోత్ శివకుమార్, కొమ్ము నరేశ్ యాదవ్, కీసరి హరి ప్రసాద్ గౌడ్, పోతుల నర్సింలు, పోతుల ప్రభాకర్, కొమ్ము బాబు తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి పోచంపల్లి రెండు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం...

**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**


**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం రోజు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ భువనగిరి మున్సిపాలిటీ మరియు భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయడంలో కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు ముందంజలో ఉంటారు. రాష్ట్ర వ్యాప్త ఒప్పందం లో భాగంగా పొత్తుతో ఎన్నికల్లోకి వెళ్తున్నాము. భువనగిరి , భూదాన్ పోచంపల్లి రెండు మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ జెండా ఎగురావేస్తామని దీమను వ్యక్తపరిచారు. ప్రజా రంజక పాలన కు కేరఫ్ అడ్రెస్స కాంగ్రెస్ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వమే అన్నారు.ప్రజలు గమనించాలి హెచ్ఎండిఏ కింద 56 కోట్ల నిధులు తెచ్చిన ఘనత మాకుందని తెలిపారు. అధికారంలోకి రాగానే పట్టణంలో బృహత్తర కార్యక్రమాలు చెప్పట్టి అభివృద్ధి అంటే ఏంటో చూపించాం...ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. బిఆర్ఎస్ హయాంలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ హయంలో జరిగిందన్నారు. కేసీఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడి ఫోన్ ట్యాపింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల దృష్టి మళ్లించడానికి సిట్ నోటీసులు...

**-మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి..**

**రామయంపేట ఫిబ్రవరి 1 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు సిట్ నోటీసులు జారీచేసి విచారణ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుండి మెదక్ చౌరస్తా వద్దకు ర్యాలీ నిర్వహించిన నాయకులు మెదక్ చౌరస్తాలో బైఠాయించి నిరసన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ దహనానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, మున్సిపల్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని కెసిఆర్ కు నోటీసులు జారీ చేశారని మండిపడ్డారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయకుండా ప్రతిపక్ష నాయకులపై కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ రవీందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బాదె చంద్రం , బిఆర్ఎస్ నాయకులు పుట్టి యాదగిరి, చౌదరి సుప్రభాతారావు,తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా గూడూరి ప్రవీణ్

**గజ్వేల్ ఫిబ్రవరి 01 మన వార్త ప్రతినిధి** ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ లో అంబేద్కర్ ఆశయాలను గ్రామస్థాయిలో అమలు చేయడమే లక్ష్యంగా అంబేద్కర్ సంఘాన్ని క్రమబద్ధంగా నడిపిస్తానని నూతన అధ్యక్షుడు గూడూరి ప్రవీణ్ తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 8వ వార్డు ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ లోని ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అంబేద్కర్ సంఘం అధ్యక్ష ఎన్నికల్లో గూడూరి ప్రవీణ్ 11 ఓట్ల మెజారిటీతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి ముగ్గురు అభ్యర్థులు పోటీ చేయగా, వారి మధ్య హోరాహోరీ పోటీ జరగగా సంఘ సభ్యుల మెజారిటీ మద్దతు ప్రవీణ్‌కు లభించింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం, పూలమాలలు వేసి జై భీమ్ నినాదాలతో అంబేద్కర్ వారసులు, వార్డు లోని యువకులు టపాకాయలు కాల్చుతూ సంబరాలు నిర్వహించారు. సంఘ కార్యకలాపాలు క్రమబద్ధంగా కొనసాగుతూ గ్రామాభివృద్ధికి తోడ్పడేలా కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. ప్రవీణ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడంతో అంబేద్కర్ సంఘం కార్యకలాపాలకు స్పష్టమైన దిశ ఏర్పడిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. యువత ఆధారిత కార్యాచరణకు ప్రాధాన్యం పెరుగుతూ, సంఘం మరింత చురుగ్గా పనిచేయనున్నదన్న అంచనా గ్రామస్థాయిలో కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ అంబేద్కర్ అధ్యక్షులు, పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్‌కు మద్దతుగా ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ శాంతియుత బైక్ ర్యాలీ




**-కాంగ్రెస్ సిట్ విచారణపై బిఆర్ఎస్ తీవ్ర నిరసన...**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 1 మనవార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వైఖరికి వ్యతిరేకంగా శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, ఎల్కతుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద నల్ల బ్యాడ్జీలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ కూడలి నుంచి జాతీయ రహదారి 165 మీదుగా సబ్‌స్టేషన్, అక్కడి నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు శాంతియుత బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిట్ విచారణ పేరుతో తెలంగాణ రాష్ట్ర సాధకులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వేధించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌పై ఎన్ని కుట్రలు చేసినా ఆయన ఎటువంటి తప్పు చేయలేదని తెలంగాణ సమాజానికి బాగా తెలుసని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిని రాజకీయ కుతంత్రాలతో అవమానపరచే ప్రయత్నాలు చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రాజకీయ ప్రతీకారాలు మానుకుని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి శూన్యంగా మారిన పాలనను పక్కనపెట్టి, రాష్ట్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, మాజీ మండల అధ్యక్షులు యేల్పూరి స్వామి, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కడారి రాజు, ఇందిరానగర్ సర్పంచ్ అంబాల రాజుకుమార్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్, యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్, ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్, మైనారిటీ సెల్ అధ్యక్షులు మదార్‌తో పాటు పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కెసిఆర్ కు సిట్ నోటీసులను నిరసిస్తూ ధర్నా రాస్తారోకో చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు....



**చేగుంట ఫిబ్రవరి 1 ( మన వార్త ప్రతినిధి)** బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చేగుంట మండల కేంద్రంలో మండల శాఖ అధ్యక్షులు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జిలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేపట్టారు, ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్కు నోటీసులు ఇవ్వడం తెలంగాణ అస్తిత్వానికే అవమానమని రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే నోటీసులు ఇచ్చారని, ప్రజల దృష్టి మళ్లించడానికి సిట్ పేరిట నోటీసులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, జనార్దన్ రెడ్డి, కుమార్ యాదవ్, నర్సింలు, శివ, రాజగోపాల్, శ్రీకాంత్ యాదవ్, రాములు, అశోక్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని అడ్డుకున్న పోలీసులు

**-శాంతియుత స్వాగతానికే అడ్డంకులు నిరంకుశ పాలనకు నిదర్శనం: ఎమ్మెల్యే...**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 1 మన వార్త :** సిట్ విచారణలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి శాంతియుతంగా స్వాగతం తెలిపేందుకు వెళ్తున్న మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ని అల్వాల్ మీ సేవా కేంద్రం వద్ద అల్వాల్ పోలీసులు అడ్డుకోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. శాంతియుత పద్ధతిలో మహానేత కేసీఆర్ కి స్వాగతం తెలిపేందుకు వెళ్తుండగా పోలీసుల అడ్డంకులు విధించడం బాధాకరమని, ఇది రాష్ట్రంలో కొనసాగుతున్న నిరంకుశ పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేని కాంగ్రెస్ ప్రభుత్వం విచారణల పేరుతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను వేధించడం సిగ్గుచేటని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కి మద్దతుగా వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు స్వాగతం తెలిపేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర నిరాశతో వెనుదిరగాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేయడం ప్రతి పౌరుని మౌలిక హక్కు అని, ఆ హక్కును హరించే విధంగా ప్రభుత్వం పోలీసులను ఉపయోగించుకోవడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రభుత్వ వ్యవహార తీరు, పోలీసుల ప్రవర్తనపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోందని, ఇలాంటి అణచివేత చర్యలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ భయపడదని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం






**బెజ్జంకి, ఫిబ్రవరి 1(మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ నగర్ కాలనీ పోచమ్మ వీధి కమ్యూనిటీ హాల్ వద్ద కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ కొండ్ల ప్రకాష్ తండ్రిపేరు కొండ్ల వెంకటేశం సౌజన్యంతో బెజ్జంకి 8వ వార్డు సభ్యులు లింగాల శ్రీనివాస్ నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం స్పెషలిస్ట్ డాక్టర్లు జనరల్ ఫిజిషియన్ డాక్టర్లచే వార్డు ప్రజలకు, ఉచిత ఆరోగ్య పరీక్షలు బి.పి, షుగర్, కంటి, గుండె ఇతరత్రా పరీక్షలు చేసుకొని ఉచితంగా వార్డు మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి సర్పంచ్ బొల్లం శ్రీధర్ (పెద్దన్న), బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్, బెజ్జంకి ఉపసర్పంచ్ మహేష్,వార్డు సభ్యులు బోనగిరి సాయి సింధూజ, బోనగం రమేష్,ఎలిగే సతీష్,బండి వేణు,లొనే నర్సింగరావు, తిప్పారపు మహేష్, ఆలయ కమిటీ డైరెక్టర్లు దోనే శ్యామ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కెసిఆర్ పై రాజకీయ కక్ష నేరెడ్‌మెట్ చౌరస్తాలో బిఆర్ఎస్ శ్రేణుల మహా నిరసన



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 1 మన వార్త :**మల్కాజ్‌గిరి నియోజకవర్గం నేరెడ్‌మెట్ చౌరస్తా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో ఫోన్ టాపింగ్ వ్యవహారంలో సిట్ (సిట్) నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ,మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని నేరెడ్‌మెట్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ నిరసన కార్యక్రమానికి మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక, రాజకీయ వేధింపుల విధానాలను తీవ్రంగా ఖండిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే పెద్ద సంఖ్యలో మహిళలు, యువత, బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు హాజరై నిరసన ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఘాటైన నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమం పూర్తి స్థాయిలో శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించబడిందని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

## యాదవ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ యాదవ్




**శంకరపట్నం:ఫిబ్రవరి01(మనవార్త ప్రతినిధి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం యాదవ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జక్కుల శ్రీనివాస్ యాదవ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఐలేష్ యాదవ్ అధికారిక నియామక పత్రాన్నిఅందజేశారు. అదేవిధంగా,తోట శివకుమార్ యాదవ్‌ను జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ఐలేష్ యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా జక్కుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ,, యాదవ చైతన్య వేదికను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ముఖ్యంగా బీసీ వర్గాల సమస్యల పరిష్కారం, బీసీ సంఘటిత శక్తి పెంపు, అలాగే చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ సాధన కోసం ఉద్యమం చేస్తానని స్పష్టం చేశారు. యాదవ సమాజ అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన అన్నారు.

## సిట్ విచారణను వ్యతిరేకిస్తూ ఎమ్మెల్యే ధర్నా

**– ఆరు గ్యారంటీలు అమలు చేయని ప్రభుత్వం పై సిట్ వేయాలని డిమాండ్..**

**జహీరాబాద్, ఫిబ్రవరి 2 (మన వార్త):** సిట్ విచారణ పేరిట మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు జారీ చేయడం సిగ్గుచేటని జహీరాబాద్ ఎమ్మెల్యే కె మాణిక్ రావు విమర్శించారు. సిట్ ను వ్యతిరేకిస్తూ



ఆదివారం జహీరాబాద్ పట్టణంలో బి ఆర్ఎస్పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ పై సిట్ విచారణ చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమే అని, రేవంత్ రెడ్డి కి సీఎం సీటులో కూర్చునే అర్హత లేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ముందు రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అన్నారు. మంత్రివర్గంపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై సిట్ విచారణ జరపాలని, ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేయని ప్రభుత్వంపై సిట్ విచారణ జరపాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తట్టు నారాయణ, తంజిం, మొహియోద్దీన్, యాకూబ్, బండి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలనచేతకాక(ఎస్.ఐ.టి.) అక్రమ కేసులు

**–కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్...**

**కల్వకుర్తి. ఫిబ్రవరి 1 మన వార్తాప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త నిరసనలకు




బీఆర్ఎస్ పిలుపు మేరకు కడ్తాల్ బి అర్ యస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి నిరసన కార్యక్రమం నిర్వహించారు ఇందులో ముఖ్యఅతిథిగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ పాల్గొన్నారు.లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ ని ముట్టుకుంటే రాష్ట్రం అగ్ని గుండంలా మారుతుందని కాంగ్రెస్ ప్రభుత్వాని కి పాలన చేతగాక పోతేదిగిపోవాలని,ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజల దృష్టి మళ్లించడానికి కేసీఆర్ పై రాజకీయవేధింపులకుపాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే భూస్థాపితం చేస్తారని.కేసీఆర్ జోలికి వస్తే రేవంత్ రెడ్డిని, ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అలాగే తెలంగాణ సమాజం కూడా సిద్ధంగాఉ ఒదన్నారు.ఈకార్యక్రమంలో మాజీ డైరెక్టర్ వీరయ్య మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్. మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి. సర్పంచులు ప్రియా రమేష్ శీను నాయక్ రామ్ చంద్ నాయక్ చిట్టి రమేష్ నాయక్ మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి యాదయ్య సులోచన సాయిలు మాజీ ఎంపిటిసిలు మంజుల చంద్రమౌళి రంగయ్య ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ నాయకులు రమేష్ నరసింహ మహేష్ వెంకటేష్ శ్రీను గోపాల్ పాండు కోటియా వెంకటేష్ దాసు సంతోష్ ప్రవీణ్ నరేష్ శ్రీకాంత్ సురేష్ అంజి శ్రీకాంత్ ముత్యాలు మహేష్ రవి గోపాల్ చందు జగన్ శీను సరియా వెంకటేష్ నాగార్జున్ మోబిన్ బిఆర్ఎస్ మండల పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, యువత, సోషల్ మీడియా వారియర్స్, కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## ప్రజల ఆశీర్వాదంతో మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**–17వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గాజుల భారతమ్మ చంద్రమౌళి..**

**గజ్వేల్ ఫిబ్రవరి 01 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరు పెంచింది. ఆదివారం నాడు వార్డులోని పలు కాలనీల్లో



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గాజుల భారతమ్మ చంద్రమౌళి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను నేరుగా కలుసుకొని హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వార్డ్ ఇంచార్జీ తండా కనకయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజా పాలన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేసి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గాజుల భారతమ్మ చంద్రమౌళి మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆశీర్వాదంతో, పార్టీ కార్యకర్తల మద్దతుతో 17వ వార్డు అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలన అంటేనే ప్రజా పాలన అని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల విశ్వాసం గెలుచుకుందని గుర్తుచేశారు. మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి, మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 17వ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే, వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పద్మశాలి సంఘం పట్టణ యువజన అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, నాగిరెడ్డి, మల్లేశం,ర్యాకం యాదగిరి , పత్తి నర్సింలు, గుర్రాల నర్సింలు, జయపాల్ రెడ్డి, బీర్బల్ సింగ్, హనుమంత్ రెడ్డి,శంకర్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్ట్‌ల ప్రదానం



**గజ్వేల్ ఫిబ్రవరి 01 మన వార్త ప్రతినిధి** జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా షోటోకాన్ సిద్దిపేట జిల్లా గజ్వేల్ వారి ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణం లో ఆదివారం జీసస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరాటే బెల్ట్ ఎగ్జావ్మ్ మరియు కరాటే పోటీలు నిర్వహించారు ఈకార్యక్రమంలో సిద్దిపేట, గజ్వేల్ జగదేవపూర్ నుండి దాదాపు 150 మంది కరాటే చిన్నారులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసపత్రాలు మరియు బెల్ట్ లు పొందారు అని ఈ కార్యక్రమ నిర్వాహకులు సిద్దిపేట జిల్లా చీఫ్ రాచకొండ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి జీసస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ ఫాదర్ విచ్చేసి వారు మాట్లాడుతూ స్వీయ రక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుందని కరాటే నేర్చుకోవడం వలన అధిక బరువు నియంత్రణ ,శరీర దారుఢ్యం ,ఆత్మరక్షణ అలవడుతుందని జీసస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఫాదర్ అన్నారు సిద్దిపేట జిల్లా చీఫ్ రాచకొండ ఆంజనేయులు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణ అలవడుతుందని, అందులో ఉన్న టెక్నిక్స్ సాధన చేయడం ద్వారా ముఖ్యంగా అమ్మాయిలు తన స్వీయ రక్షణ కోసం ఈ కరాటే విద్య ఎంతో ఉపయోగపడుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ కరాటే విద్య నేర్చుకోవాలి. కరాటే ఎంతో అవసరం అని ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జోనల్ ట్రెజరర్ భాగ్యరాజు ,కరాటే ఎగ్జామినర్ కృష్ణ ,భగవాన్ సింగ్ కరాటే మాస్టర్లు పవన్ కళ్యాణ్ ఆకాంక్ష ,ప్రవలిక ,ఎల్లేష్ ,రాజు ,సాత్విక్, శాన్వి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నా

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ అధినేత కేసిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులపై కేటీఆర్ పిలుపు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త ) ఫిబ్రవరి 1**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి BRS అధినేత కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులపై కేటీఆర్ పిలుపు మేరకు మరియు పార్టీ మండల నాయకులు అందరూ కలిసి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మాని కెసిఆర్ గారి పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దానం చేస్తుండగా సిరికొండ ఎస్సై వచ్చి అడ్డుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు మైనార్టీ సెల్ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు అందరూ పాల్గొనడం జరిగింది. టిఆర్ఎస్ కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ అభిమానులు కేసిఆర్ గారి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## పార్టీ సిద్ధాంతాలకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలి: కొండా సురేఖ



**మధిర ఫిబ్రవరి1( మన వార్త):**మధిర మున్సిపాలిటీ 22 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని,కష్ట కాలం నుండి కాంగ్రెస్ పార్టీ కోసం అన్ని రకాలుగా కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. పై స్థాయి నుండి కింది స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ ఉంటేనే పనులు జరుగుతాయి అనిప్రతి వార్డుకి ఐదుగురు చొప్పున కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్లు వేయడం జరిగింది వార్డు లో గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థి కి కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇవ్వడం జరిగిందన్నారు మున్సిపాలిటీలో గెలిచే అభ్యర్థులు మాత్రం అధికారంలో ఐదు సంవత్సరంలో ఉంటారు రెండు సంవత్సరాలలో రాబొయ్యే అసెంబ్లీ ఎన్నికల్లో మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన వారు కీలకపాత్ర పోషించే అవకాశం ఉంది అందుకే ప్రతి ఒక్క వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కూడా కలిసిమెలిసి పని చేయాలి అని,కాంగ్రెస్ పార్టీలో గ్రూపులకు తావు లేదు అని పార్టీ సిద్ధాంతాలు కు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలి అని మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డులో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని, చైర్మన్ పదవి దక్కించుకునే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడాలి అని సూచించారు 22 వార్డుల్లో గెలిపించి ఇంచార్జి గా వచ్చిన నాకు బహుమతిగా ఇస్తారని ఆశిస్తున్నాను అన్నారు పార్టీ సిద్ధాంతాలు కట్టుబడి ప్రతి ఒక్కరూ కష్టపడాలి మధిర మున్సిపాలిటీ లో 22 వార్డులు గెలిపించి భట్టి విక్రమార్క కి బహుమానం గా ఇవ్వాలి కోరారు

## ఘనంగా రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**గజ్వేల్ ఫిబ్రవరి 01 మన వార్త ప్రతినిధి** యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో కాచారం కైలాసపురంలో శ్రీ వాసవి రేణుక బసవలింగేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి పోషకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఆలయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించి శివపార్వతుల కళ్యాణం రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణం సామూహిక కుంకుమార్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి ఆలయం వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి దేవదేవతల ఆశీర్వాదం ఉంటుందని అన్నారు, ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు భక్తులను భక్తి మార్గం వైపు పయనింపజేస్తూ ప్రతి మంగళవారం భక్తులకు మహా అన్న ప్రసాదం అందజేస్తూ ఆలయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించిన వంగపల్లి అంజయ్య స్వామి అభినందనీయులు అని అన్నారు. ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో ఐ హెచ్ ఆర్ సి ఐ నేషనల్ ప్రెసిడెంట్ కటకం శ్రీనివాస్,రాష్ట్ర అధ్యక్షులు వాడకట్టు శ్రీకాంత్ గుప్తా,జాతీయ రాష్ట్ర నాయకులు ఎల్లంకి వీరేశం, శ్రీమతి దివ్య, మీడియా కమిటీ చైర్మన్ సామ శ్రీధర్ సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రశాంతి దంపతులు, భువనగిరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కూకటపు చంద్రశేఖర్ , బిజ్జాల శ్రీనివాస్ రవీందర్ గుప్తా, సముద్రాల రవి,శ్రీనివాస్,సిద్దిపేట జిల్లా యూత్ ప్రెసిడెంట్ గజవాడ సాయి తేజ పలువురు రాష్ట్ర జిల్లా ఐ హెచ్ ఆర్ సి ఐ నాయకులు, ఎల్వి సేవా వేదిక చైర్మన్ ఎల్వీ కుమార్ దంపతులు, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల హరినాథ్, యాదగిరిగుట్ట ఆర్యవైశ్య సత్రం ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్ గుప్తా దంపతులు, గజ్వేల్ జగదేవపూర్ సిద్దిపేట కు చెందిన పలువురు ఆర్యవైశ్య నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్టు కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ కర్నాటి యాదగిరి జీవితం ఆదర్శం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) ఫిబ్రవరి 1** ఆదర్శ కమ్యూనిస్టు కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ కర్నాటి యాదగిరి జీవితం నేటి విప్లవకారులకి ఆదర్శమని అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ అన్నారు నేడు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కామ్రేడ్ కర్నాటి యాదగిరి మొదటి వర్ధంతి సభ సందర్భంగా గడుకోల్ గ్రామం మరియు సిరికొండ మండలం లో ఇతర గ్రామాలనుంచి ఈ యొక్క వర్ధంతి సభను విజయవంతం చేయడం కోసం వందలాదిమంది కార్యకర్తలు కదిలి వెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పి రామకృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ యాదగిరి ఆయన మార్గం అందరికీ ఆచరణీయమని అన్నారు. విప్లవోద్యమ అభివృద్ధికి మరియు ఉద్యమం కోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలిపెట్టిన గొప్ప త్యాగధనుడని జీవితాంతం విప్లవోద్యమ వ్యాప్తి జరగడం కోసం అంకితభావంతో నిజాయితీగా నికార్సిక పని చేసిన విప్లవ ధన్యజీవి కామ్రేడ్ యాదగిరి అని ఆయన అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో విప్లవోద్యమానికి ఆయన చేసిన కృషి తన విప్లవోద్యమ కాలంలో తన జీవితం త్యాగపూరితమైన జీవితం గడిపారన్నారు పోలీసులచే చిత్రహింసలు అరెస్టులు చేయబడ్డ చెల్లించని గుండె నిబ్బరం కలిగిన వ్యక్తి కామ్రేడ్ యాదగిరి అన్నారు.యాదగిరిని స్మరించుకోవడం అంటే విప్లవోద్యమంలో మనము కార్యశీర్లుగా మమేకమై ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడమేనని ఆయన గుర్తు చేశారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఆర్ రమేష్, ఆర్ దామోదర్, బి బాబన్న, జూశీష డివిజన్ అధ్యక్షులు పి రమ, కార్యదర్శి ఆర్ పుష్ప లత సాయరెడ్డి, ఎం లింబాద్రి, బి కిషోర్ ఆశీస్ జిలకర నరసన్న , ప్రకాష్ కిషోర్ సురేష్, అనిష్ రాంజీ, ం కిషోర్, ఎల్లయ్య, కిరణ్, రాజు, కట్ట రాములు, నిమ్మల రాములు, పి ఓ డబ్ల్యు మహిళా నేతలుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నారోగ్యంతో మరణించిన బాధితురాలి కుటుంబానికి ఆర్థిక భరోసా అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**–11వేల రూపాయల ఆర్థిక సాయం అందజేత...**

**పెబ్బేరు.ఫిబ్రవరి01(మన వార్త ప్రతినిధి)**రంగాపురం గ్రామంలో హరిజన్ వాడకు చెందిన (సోలాపురం) బేరికి బీసన్న కూతురు జ్యోతి అనారోగ్య సమస్యల వల్ల స్వర్గస్తులైనారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులురాంచంద్రారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వార్డు సభ్యులు బాధిత కుటుంబానికి 11,000/- రూపాయలు అందజేశారు అలాగే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు.ఇందులో భాగంగా గ్రామ ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్.వార్డు సభ్యులు గ్రామ కాంగ్రెస్ నాయకులు.తదిరతులు ఉన్నారు.

## న్యావనంది గ్రామంలో నూతన గ్రంథాలయం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) జనవరి 1** సిరికొండ మండలం న్యావనంది గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ మొదటి అంతస్తులులో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ప్రారంభించారు. నూతన గ్రంథాలయాన్ని ఏర్పాటుచేసిన సర్పంచికి నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డికి న్యావనంది గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు వి డి సి సభ్యులు యువకులు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రవక్త ఆశించిన శాంతియుత లోక నిర్మాణం కోసం కృషి చేద్దాం

**–తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఎర్రుపాలెంలో ధార్మిక సభ...**

**మధిర,ఫిబ్రవరి 1( మన వార్త ):**మధిర,నియోజకవర్గ ఎర్రుపాలెం మండలంలో నేటి యువత నీతివంతమైన మార్గాన్ని ఎంచుకుంటే ఎంతటి విజయాలనైనా సాధించవచ్చని ధార్మిక గురువులు ముఫ్త్ అబ్దుల్ బసిత్ ఆలీ అన్నారు.ఆదివారం తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఎర్రుపాలెంలో ధార్మిక సభ తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ అధ్యక్షతన జరిగింది.ఈ ధార్మిక సభలో పాల్గొన్న ధార్మిక గురువులు ముఫ్త్ అబ్దుల్ బసిద్ అలీ సభను ఉద్దేశించి



బోధించారు.అహింసా,నీతి,సత్యం,ధర్మ గుణాలతో జీవించాలనే మహమ్మద్ ప్రవక్త బోధనలో సర్వమానవాళికి ఆచరణీయమని ఆయన ఆశించిన లోక నిర్మాణం కోసం అందరూ పాటుపడాలని అన్నారు.పుట్టాం.. పెరిగాం..బతికాం..అనుకుంటే సరిపోదు.పుట్టినందుకు ఏదో ఒకటి సాధించాలి.. నలుగురికి మంచి చేయకపోయినా పర్లేదు చెడు మాత్రం చేయకూడదు అని చెప్పిన మహమ్మద్ ప్రవక్త మార్గంలో నేటి యువతీ యువకులు నడవాలన్నారు.అనంతరం ఐక్య సంఘం బాధ్యులు మౌలానా షేక్ ముజాహిద్, షేక్ హుస్సేన్ మాట్లాడారు.మసీదుల అభివృద్ధి కోసం తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం కృషి చేసే బాధ్యత తీసుకుంటుందని తెలిపారు.ఈ ధార్మిక సభలో ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ గౌసిద్దీన్,ఎర్రుపాలెం ఐక్య సంఘం మండల అధ్యక్షులు బాసిత్ అలీ,సెక్రటరీ మహమ్మద్ రఫీ,మండల ట్రెజరీ షేక్ నాగుల మీరా, కమిటీ సభ్యులు జిలాని ఇస్మాయిల్ సుభాని,కాచవరం మసీదు కమిటీ సభ్యులు షేక్ సుభాని, షేక్ ఇమామ్, మస్తాన్, బాజీ, జాన్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాలని ప్రోత్సహించిన ఎమ్మార్పీఎస్ శ్రీరామ ఫౌండేషన్ అహ్మదీపూర్



**గజ్వేల్ ఫిబ్రవరి 01 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో ఎర్ర రాజు జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ టోర్నమెంట్ లో భాగంగా చుట్టుప్రక్కల గ్రామ మండల స్థాయి క్రికెట్ టీం లు పాల్గొనగ మొదటి బహుమతి అహ్మదీపూర్ (12000),ద్వితీయ బహుమతి ఏటిగడ్డ కిష్టాపూర్ (6000) గెలుచుకోవడం జరిగింది. ఆర్గనైజర్ ఎస్ రమేష్, ఎస్.గణేష్, డి రవి, వై నవీన్ మొదటి బహుమతి అందిచడం జరిగింది, శ్రీరామ ఫౌండేషన్ ద్వారా బహుమతులు చేతులమీదగా అందించడం జరిగింది అన్నదానం సహకరించిన వారికి, అలాగే 2 nd ప్రైజ్ మనీ సహకరించిన దాతలకు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియచేసారు, ఇదే క్రీడాస్ఫూర్తిని తీసుకోని ముందుకు వచ్చిన గ్రామ యువతకి ధన్యవాదములు, ఈ కార్యక్రమంలో ఆకుల ప్రభాకర్, రాంచంద్రం సంతోష్ రెడ్డి,ం. రాజు. నరేష్, ప్రశాంత్, కర్ణాకర్, ఎల్లం,రవీందర్ రెడ్డి.సాయి ప్రభు,గ్రామ యువత పాల్గొని విజయవంతం చేశారు

## కాంగ్రెస్ పార్టీలో బిజెపి నాయకులు చేరిక



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 1** నిజామాబాదు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బాల్కొండ నియోజకవర్గం భీమ్ గల్ మున్సిపాలిటీకి చెందిన 4వార్డు బీజేపీ పార్టీ నాయకులు హరీష్ గారు మరియు వారితో పాటు దాదాపు 30 మంది నాయకులు పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్బంగా నగేష్ రెడ్డి గారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్బంగా నగేష్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చూసి వివిధ పార్టీల నుండి నాయకులు చేరుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తుందని, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గారు మరియు ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భీమ్ గల్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరావేస్తామని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో భీమ్ గల్ మాజీ ఎంపీపీ సురేందర్ గారు, బైండ్ల మహేష్ గారు, మందుల కిరణ్ గారు,గంగాధర్ గారు, హరీష్ గారు, ప్రితం గారు, ప్రణయ్ గారు, రాములు గారు, గంగాధర్ గారు, అశోక్ గారు,సురేష్ గారు, మహేష్ గారు, కిరణ్ గారు, బాలయ్య గారు, గంగన్న గారు, బాల గంగాధర్ గారు, సాయికిరణ్ గారు, నగేష్ గారు, శ్రీనివాస్ గారు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్కసారలమ్మలను దర్శించుకున్న పార్లమెంట్ కో కన్వీనర్



**ముస్తాబాద్ మన వార్త ఫిబ్రవరి 1** ముస్తాబాద్ లో ఘనంగా జరుగుతున్నటువంటి సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవం లో భాగంగా ఆదివారం రోజున పార్లమెంట్ కో కన్వీనర్ కనిమేని చక్రధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి తో కలిసి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రంజాన్ నరేష్,ఆరుట్లమహేష్ రెడ్డి, దీటి నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## కెసిఆర్ ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుంది

**–బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్...**

**మందమర్రి, ఫిబ్రవరి 01 (మన వార్త ప్రతినిధి):**కెసిఆర్ ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్ తెలిపారు. బిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై విచారణల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతుందని ఆరోపిస్తూ, ఆదివారం పట్టణంలోని జయశంకర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా



పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జె రవీందర్ మాట్లాడుతూ, కేసీఆర్ ని ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని, పాలన చేతగాక, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజల దృష్టి మళ్లించడానికి కేసీఆర్ పై రాజకీయ వేధింపులకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ బండారు సూరిబాబు, ఏరియా టీబీజీకేఎస్ యూనియన్ ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, పార్టీ సీనియర్ నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు, వార్డు అధ్యక్షులు, యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు రక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ




**ఎల్కతుర్తి ఫిబ్రవరి 1 మన వార్త ప్రతినిధి**తెలంగాణ రైతు రక్షణ సమితి (టీ ఆర్ ఆర్ ఎస్) ఆధ్వర్యంలో రూపొందించిన 2026 క్యాలెండర్ 2026 ను కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం ఇల్లందకుంట గ్రామంలో అపర భద్రాది సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ఆదివారం ఆవిష్కరించారు. ఇల్లందకుంట మండలకేంద్రంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబురావు,ఇరువాలా సాంబయ్యతో పాటు పలువురు రైతులు, రైతు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, ఆలయ ధర్మకర్త మాట్లాడుతూ.. రైతుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం పోరాటం చేస్తున్న దని, రైతుల హక్కుల సాధన కోసం సంఘం చేపడుతున్న కార్యక్రమాలకు రైతులందరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని, భవిష్యత్తులో కూడా రైతుల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

## ఇర్షాద్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా గర్వే షరీఫ్ వేడుకలు

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఫిబ్రవరి 1, మనవార్త.** ఉప్పల్ సర్కిల్ లోని బీరప్పగడ్డ ప్రాంతంలో గర్వే షరీఫ్ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ గర్వే షరీఫ్ వేడుకలను ఉప్పల్ ఖాన్గా ప్రసిద్ధి చెందిన ఇర్షాద్ ఖాన్ ఇన్చార్జ్గా వ్యవహరిస్తూ సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మంధముల పర్మేశ్వర్ రెడ్డి హాజరై భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో బీరప్పగడ్డ ప్రాంతానికి చెందిన మైనారిటీ యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బజార్ జగన్, అగం రెడ్డి,



సంతోష్, అన్వర్, అఫ్జల్, ఆసిఫ్, మొహ్సిన్, ఫహీమ్తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ గర్వే షరీఫ్ కార్యక్రమాన్ని జునైద్, అజీమ్, అజ్జు, యాసీన్, నూర్, అల్తాఫ్, రఫీక్, మొయిజ్, ముస్తాక్, ముజామిల్, బాబా తదితరులు నిర్వాహకులుగా వ్యవహరించి విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, మత సామరస్యాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు. స్థానికులు నిర్వాహకులను అభినందించారు.

## అమ్మసాని రాజిరెడ్డి కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు

**–సీసీ కెమెరాలను ప్రారంభించిన మేడిపల్లి డీఐ ఎలక్షన్ రెడ్డి,కొత్త కిషోర్ గౌడ్...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఫిబ్రవరి 1, మనవార్త.**ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, నిందితులను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని మేడిపల్లి డీఐ ఎలక్షన్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ లు అన్నారు. జీహెచ్ఎంసీ బోడుప్పల్ సర్కిల్ పరిధి అమ్మసాని రాజిరెడ్డి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇరవై సీసీ కెమెరాలను మేడిపల్లి డీఐ ఎలక్షన్ రెడ్డి,ఎస్సై నర్సింగ్ రావు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రదాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ లు ముఖ్య అథిదులుగా




హాజరై ప్రారంబించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సీసీ కెమెరాలు అందుబాటులోని వస్తున్నట్లు తెలిపారు. నేరాలను నియంత్రించేందుకు, అసాంఘికకార్యకలాపాలు జరగకుండా ప్రశాంతమైన వాతవరణం కల్పించడంలో సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయని తెలిపారు. ప్రతి కాలనీ లలో సీసీ కెమెరా లను ఏర్పాటు చేయాలని సూచించారు.సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన అమ్మసాని రాజిరెడ్డి కాలనీ వాసులను డీఐ ఎలక్షన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షుడు రాజిరెడ్డి,ప్రదాన కార్యదర్శి సంపత్,కాలనీ వాసులు మల్లేష్,శ్రీనివాస్ లతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తెలుగు వెలుగు మహానంది జాతీయపురస్కారం..

**జమ్మికుంట,ఫిబ్రవరి 01( మన వార్త ప్రతినిధి):**తెలుగు వెలుగు మహానంది జాతీయపురస్కారం దబ్బెట రవీందర్ కాసుల కిరణ్ కుమార్ అందుకున్నారు.జమ్మికుంట పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్ తెలంగాణ రాష్ట్ర బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కార్యదర్శి కాసుల కిరణ్ కుమార్ కు తెలుగు వెలుగు సాహితీ వేదిక మరియు తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వామి వివేకానంద మరియు నేతాజీసుభాష్ చంద్రబోస్ జయంతి, జాతీయ పురస్కార సన్మాన పత్రం తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం వారు దబ్బెట రవీందర్ మరియు కిరణ్ కుమార్ ముదురకోలరాజు , కురిమిండ్లఅశోక్ ధర్ముల శంకర్ ఆకారపు రమేష్



చేస్తున్న సామాజిక సేవా మరియు ప్రజాసేవ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి వీరికి తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారాన్ని మాజీ మంత్రి శాసనమండలి సభ్యులు బస్వ రాజు సారయ్య వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాస్యనటులు ఆర్ఎస్ నంద చేతుల మీద పురస్కారం అందుకున్నారు. తెలుగు వెలుగు నిర్వాహకులు పోలోజు రాజ్ కుమార్ ఆచార్య మరియు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందజేశారు. ఈ పురస్కారం రావడం పట్ల పలు బీసీ సంఘాలు మరియు విశ్వకర్మ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ లో చేరికలు..



**జమ్మికుంట,ఫిబ్రవరి 01( మన వార్త ప్రతినిధి):**మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతుంది.దీనికోసం అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుంది.దాంట్లో భాగంగా జమ్మికుంట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పొనగంటి మధు,అతని అనుచరులతో బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.గడిచిన రెండు ఏళ్లలో బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో ఆదరణ లేదని,రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఇదే జరుగుతుందని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నేతృత్వంలో భారీ ర్యాలీ..



**జమ్మికుంట, ఫిబ్రవరి 01( మన వార్త ప్రతినిధి):**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ హుజురాబాద్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో పార్టి శ్రేణులు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. హుజురాబాద్ పట్టణ సమీపంలోని సిరసపల్లి క్రాస్ రోడ్ నుంచి ర్యాలీ శాలపల్లి ఇందిరానగర్ వరకు కొనసాగింది. రంగాపూర్, గొల్లపల్లి, రాజపల్లి, చెల్పూర్ గ్రామాల మీదుగా సాగిన ఈ ర్యాలీ అంతా జై తెలంగాణ జై కేసీఆర్, సీ ఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలతో మారుమోగింది. అనంతరం తిరిగి సిరసపల్లి క్రాస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ బైక్ ర్యాలీలో దాదాపు 2000 బైకులు పాల్గొనగా, సుమారు 4000 మంది కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుత తెలంగాణ సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపడం హేయమైన చర్య అని అన్నారు.రాజకీయ కక్షతో చేసిన చర్యగా తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌పై ఎలాంటి అక్రమాలు లేవని, ప్రజలే ఆయనకు అండగా నిలుస్తారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణం ఎన్నికల ఇంచార్జి భూపతి రెడ్డి, జమ్మికుంట పట్టణం ఇంచార్జి సుదీర్, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామికి మల్లె తులసార్చన...

**-కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి రథోత్సవము...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 01( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో



కొలువైన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, మరో తిరుపతిగా పిలువబడే దేవాలయం అష్టాదశ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఆదివారం ఉదయం స్వామివారికి లక్ష మల్లె తులస్యర్చన కన్నుల పండుగగా జరిగింది.సాయంత్రం రథోత్సవము దేవాలయం నుండి పట్టణ పురవీధుల్లో ఊరేగించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.తేది 2న ఉదయం చక్రతీర్థం, సాయంత్రం ధ్వజారోహణము కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మెన్ ముక్క జితేందర్ గుప్తా తెలిపారు.ఉత్సవము జరిగే ప్రతిరోజు ఉదయం 8:30 గంటలకు గోపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## అక్రమ ఇసుక లారీ పట్టివేత..

**-ఐదుగురిపై కేసు నమోదు...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 01( మన వార్త ప్రతినిధి):**అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని పట్టుకొని ఐదుగురి పై కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.ఆదివారం సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా వావిలాల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ దగ్గర యాదాద్రి భువనగిరి కి చెందిన లారి ని అదుపులోకి తీసుకున్నట్లు, డ్రైవర్ వెంటేపాక స్వామి, ఓనర్ దీప శ్రీకాంత్ రెడ్డి కి వావిలాల గ్రామంలో కూరపాటి సదానందం వెంకట నరసయ్య అను అతడి సహాయంతో జెసిబి డ్రైవర్ సిరికొండ సతీష్ గ్రామం రూపు నారాయణపేట ఓదెల మండలం అను అతడు సహాయంతో మరియు వావిలాల గ్రామానికి చెందిన జక్కే సదానందం యొక్క ట్రాక్టర్లతో లారీలో ఇసుకను అక్రమంగా నింపుకొని ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మానేరు వాగు నుండి రవాణా చేస్తూ ఉండగా పట్టుకొన్నట్లు వంటపాక స్వామి,దీప శ్రీకాంత్ రెడ్డి,కూరపాటి సదానందం, జెసిపి డ్రైవర్,సిరికొండ సతీష్,జక్కే సదానందం లపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

### మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**పెబ్బేరు.ఫిబ్రవరి01(మన వార్త ప్రతినిధి )**పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన. బేరికి బిసన్న కూతురు జ్యోతి అనారోగ్య సమస్యల వల్లమరణించింది. బాధిత కుటుంబాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఆ కుటుంబానికి.10 వేల రూపాయలను ఆర్థిక సహాయంఅందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ..

**-బేరసారాలు,బుజ్జగింపులు...**
**-ఒకే పార్టీలో ఇద్దరు, ముగ్గురు పోటీ...**
**-సన్నిహితులు,బంధువులతో సంప్రదింపులు...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 01( మన వార్త ప్రతినిధి):**పురపోరు ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ రేపటితో ముగియనున్నది.ఎన్నికలు ఏవైనా హుజూరాబాద్ నియోజకవర్గం రసవత్తరంగా జరుగుతాయి.నామినేషన్ల పరిశీలన పూర్తైశీది.ఆదివారం ఎవ్వరు నామినేషన్లు ఉపసంహరించుకోలేదు.ఇక మిగిలింది నేడు,రేపు ఉండటంతో వార్డులలో ఒక్కో పార్టి నుండి ఇద్దరు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేయడంతో ఓట్లు చీలిపోయి అపోజిషన్ పార్టి అభ్యర్థి గెలిచే అవకాశం ఉందని ఒక్కో స్థానానికి ఒక్క అభ్యర్తే బరిలో వుండేలా రాజకీయ పార్టీలు తీవ్రంగా విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.పంచాయితి ఎన్నికలలో రెబల్స్ సత్తా చాటడంతో రెబల్ అభ్యర్థులను బుజ్జగించే పనిలో పడ్డారు.ప్రత్యర్థులను పోటీ నుంచి తప్పించే ఉద్దేశంతో ఆయా పార్టీల జిల్లా స్థాయి నాయకులు,సన్నిహితులు రంగంలోకి దిగుతున్నారు.అందివచ్చిన అవకాశాన్ని




వదులుకునేలా లేని ఆశావహులు.ఎప్పుడెప్పుడు ఎన్నికల అని ఎదురు చూసిన నాయకులు ఎన్నికల లో పోటీచేసి గెలుపొందడానికి ముందునుంచే వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను చేస్తూ మచ్చిక చేసుకున్నారు. ఆశావాహులంతా నామినేషన్లు వేసి ఎన్నికల్లో గెలుపు కు సిద్ధమయ్యారు. ఈ సారి ఊహించని రీతిలో రిజర్వేషన్లు అమలు అమలయ్యాయి.మున్సిపల్ పీఠం ఎస్సి జనరల్ రావడంతో రిజర్వేషన్ మళ్లీ తమకు ఎప్పుడు వస్తుందో తెలియదు అనే భావనతో పలువురు ఆశావాహులు తగ్గడం లేదు. ఎవరు చెప్పినా వినేదే లేదు అనే దిశగా బరిలో కొనసాగేందుకు సిద్ధమవుతున్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి మద్దతు తెలుపు.అన్నా ఒక్క అవకాశం ఇచ్చి బరిలో నుంచి తప్పుకు అని వేడుకుంటున్నారు. అన్నా ఈ ఒక్కసారి కౌన్సిలర్ అయ్యేటట్లు చూడన్నా నువ్వు తప్పుకుంటే చాలా మెజారిటీతో గెలుస్తా అని ప్రాధేయ పడుతున్నారు.తమ్మి మన పార్టీ వాళ్లే ప్రత్యర్థుల్లా పోటీలో వుంటే ఓట్లు చీలిపోయి. మన పార్టీనే ఓడిపోయి ప్రత్యర్తే లాభపడతాడు అందుకోసమే తప్పుకో తమ్మి అంటూ బుజ్జగింపులు చేస్తున్నారు.సన్నిహితులు, బందువులు,కుల సంఘాల పెద్దలతో రహస్య మంతనాలు జరుపుతున్నారు.ఒక్కసారి అవకాశం ఇచ్చి మద్దతు తెలుపు అని ప్రాదేయపడుతున్నారు. పార్టీ సీనియర్లు కూడా ఏమి చేయలేని స్థితిలో ఉన్నారు.ఏదేమైనా జరిగేది జరిగిన తరువాత గెలిచినోడే మన మనవాడు అవుతాడని పార్టి గెలుపు కోసం ప్రయత్నాలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

## ఆదివాసి బిడ్డను.. పారిపోయే రకాన్ని కాదు...

**-ప్రజల కోసం భక్తుల కోసం పంతం నెగించుకునే రకాన్ని...**
**-మేడారంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తప్పుడు ప్రచారంపై నిప్పులు చేరిగిన మంత్రి సీతక్క...**

**తాడ్వాయి పిబ్రవరి 1 మానవార్త** ప్రపంచ ప్రసిద్ధ మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా తనపై కొందరు కావాలనే




తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు.మనసా..వాచా..కర్మణా చిత్తశుద్ధితో ఆదివాసీల అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం పరితపించే ఆదివాసి బిడ్డను తాను అని పేర్కొన్నారు. తాను పారిపోయే రకం కాదని, భక్తులు,ప్రజల కోసం పంతం నెగ్గించుకునే రకమని స్పష్టం చేశారు. ఆదివాసి అస్తిత్వం, తల్లుల పట్ల అచంచల భక్తి తన జీవన విధానమని, మేడారం జాతర దిగ్విజయాన్ని జీర్ణించుకోలేక కొందరు చేసే కుట్రలకు భయపడబోనని మంత్రి తెలిపారు.జాతరను విజయవంతంగా నిర్వహించినట్లే, జాతర అనంతరం చేపట్టాల్సిన పనులన్నీ సమర్థంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఐదువేలకు పైగా పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి మేడారం పరిసరాలను పూర్తిగా పరిశుభ్రం చేస్తున్నామని, రేయింబవళు కష్టపడి పనిచేసిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.వీఐపీల అధిక రాకపోకల కారణంగా కొన్ని చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడిన మాట వాస్తవమేనని, ఆ సమయంలో ఆర్టీసీ బస్సులు కూడా చిక్కుకుపోయాయని మంత్రి వివరించారు. అయితే ఘట్టమ్మ దేవాలయం వద్ద ట్రాఫిక్ జామ్ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఘట్టమ్మ దర్శనం అనంతరం సమ్మక్కకు వచ్చే సంప్రదాయం దృష్టిలో ఉంచుకుని అక్కడ సజావుగా రాకపోకలు కొనసాగించగలిగామని చెప్పారు.ఈసారి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించగలిగామని తెలిపారు.భక్తితో పాటు బాధ్యత, సంయమనం పాటిస్తూ దర్శనాలకు రావాలన్న ప్రభుత్వ విజ్ఞప్తి ఫలించిందని, అందుకే జాతర బ్రహ్మాండంగా సాగిందని మంత్రి పేర్కొన్నారు.సమ్మక్క-సారలమ్మలతో తమకు భావోద్వేగ బంధం ఉందని, అందుకే ప్రతి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించామని చెప్పారు.గుడి నిర్మాణ బాధ్యతను ప్రభుత్వం భుజాన వేసుకుందని, జాతరకు ముందే శాశ్వత నిర్మాణ పనులు పూర్తి కావడం వల్లే భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిందని తెలిపారు. గతంలో జాతరకు ముందు రోజుకు ఒకటి,రెండు లక్షల మంది మాత్రమే వచ్చేవారని, కొత్త గుడి నిర్మాణం అనంతరం ఒక్క రోజులోనే ఎనిమిది లక్షల మంది వరకు భక్తులు తరలివచ్చారని చెప్పారు. తాత్కాలిక ఏర్పాట్లకు బదులు శాశ్వత ఏర్పాట్లు చేయడం వల్లే ఈ రద్దీ సాధ్యమైందని వివరించారు. త్రాగునీరు, టాయిలెట్లు ముందస్తుగానే సిద్ధం చేశామని తెలిపారు.సమ్మక్కను సకాలంలో గద్దెలపైకి తీసుకురావడంలో పూజారులు సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. కొంతమంది కొత్త పోలీస్ సిబ్బంది పూజారులను గుర్తించలేక పొరపాటు జరిగిందని, అది ఉద్దేశపూర్వకమైంది కాదని స్పష్టం చేశారు.క్యాబినెట్ ఒకరోజు మేడారంలోనే ఉండి నిర్ణయాలు తీసుకోవడం చరిత్రాత్మకమని మంత్రి పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శుక్రవారం వీఐపీ తాకిడి ఎక్కువగా ఉండటంతో కొందరు వీఐపీలు 30 నుంచి 40 వాహనాలతో రావడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడిందని, ఆ సమయంలో కూడా రాజకీయాలు చేయడానికి కొందరు ప్రయత్నించారని విమర్శించారు.అయినా సాధారణ భక్తులు పూర్తి స్థాయిలో సహకరించడంతో పసర దారిలో ట్రాఫిక్ జామ్ లేకుండా నిర్వహించగలిగామని చెప్పారు. భక్తులు సజావుగా దర్శనాలు చేసుకుని ఆనందంతో తిరిగివెళ్లారని, కొంతమంది భక్తులకు కలిగిన అసౌకర్యానికి ప్రభుత్వం చింతిస్తున్నదని తెలిపారు. ఈ జాతర అనుభవాల ఆధారంగా వచ్చే జాతరలో ట్రాఫిక్ జామ్ పూర్తిగా లేకుండా మరింత పటిష్ట చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.తల్లుల జనప్రవేశం నుంచి వనప్రవేశం వరకు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించామని, ఆ అప్రమత్తత వల్లే కోట్లాది మంది భక్తులు వచ్చినా సజావుగా దర్శనాలు సాధ్యమయ్యాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మేడారం జాతరలో ప్రమాదాలు జరుగుతాయని కొందరు స్వామీజీలు తప్పుడు ప్రచారాలు చేశారని, సమ్మక్క-సారలమ్మలపై ప్రజల్లో పెరుగుతున్న భక్తిని కొందరు తట్టుకోలేకపోతున్నారని ఆమె వ్యాఖ్యానించారు.

## చికెన్ రుచితో పాటు పోషకాలు అందించే ఆహారం

**డెస్క్,** తెలుగు వంటకాలలో చికెన్‌కు ప్రత్యేక స్థానం చికెన్ వంటకాలకు ఉన్న ఆదరణ ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పండుగలు, వేడుకలు, ఆదివారాల భోజనాల్లో చికెన్ తప్పనిసరిగా ఉండే వంటకంగా మారింది. కూరలు, కబాబ్‌లు, బిర్యానీలు, ఫ్రైలు ఇలా ఎన్నో రుచుల్లో చికెన్ వంటకాలు తయారవుతుంటాయి. రుచితో పాటు తేలికగా జీర్ణమయ్యే మాంసాహారంగా చికెన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని ఆహార నిపుణులు చెబుతున్నారు. ప్రోటీన్‌తో నిండిన పోషకాహారం చికెన్ శరీరానికి అవసరమైన అధిక నాణ్యత గల ప్రోటీన్‌ను అందిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. కండరాల బలం పెంచుకోవాలనుకునే వారు, శారీరక శ్రమ చేసే వారు, క్రీడాకారులకు చికెన్ మంచి ఆహారంగా ఉపయోగపడుతుందని సూచిస్తున్నారు. అలాగే చికెన్‌లో విటమిన్ బీ□కాంప్లెక్స్, జింక్, ఐరన్ వంటి పోషకాలు ఉండటం వల్ల శరీర శక్తి పెరుగుతుందని, రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని చెబుతున్నారు. తక్కువ కొవ్వు ఉండే చికెన్ మాంసం బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుందని నిపుణుల అభిప్రాయం.జీర్ణక్రియ, శక్తి స్థాయిలపై ప్రభావం మటన్ వంటి ఇతర మాంసాహారాలతో పోలిస్తే చికెన్ తేలికగా జీర్ణమవుతుందని వైద్యులు చెబుతున్నారు. సరైన మోతాదులో, తక్కువ నూనెతో వండిన చికెన్ శరీరానికి త్వరగా శక్తిని అందిస్తుందని పేర్కొంటున్నారు. అనారోగ్యం నుంచి కోలుకుంటున్న వారికి, బలహీనత ఉన్నవారికి చికెన్ సూప్ మంచి పోషకాహారంగా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అయితే అధిక కారం, నూనెతో వండిన చికెన్ వంటకాలు జీర్ణ సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.పరిమితి, వంట విధానమే కీలకం చికెన్ ఆరోగ్యకరమైన ఆహారమే అయినప్పటికీ, అతిగా తీసుకోవడం మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. రోజూ కాకుండా వారానికి కొన్ని రోజులు మాత్రమే తీసుకోవడం, ఉడికించడం, గ్రిల్ చేయడం వంటి ఆరోగ్యకరమైన వంట విధానాలు అనుసరించాలని చెబుతున్నారు. అలాగే శుభ్రత లేని చికెన్ వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, నాణ్యమైన మాంసాన్ని మాత్రమే వినియోగించాలని సూచిస్తున్నారు. సమతుల్య ఆహారంలో భాగంగా, కూరగాయలు, ధాన్యాలతో కలిపి చికెన్‌ను పరిమితంగా తీసుకుంటే రుచితో పాటు ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## స్పీడు పెంచిన రామ్ ఒకేసారి రెండు సినిమాలు సెట్స్‌పైకి..



**హైదరాబాద్** ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన కెరీర్‌కు కొత్త ఊపు ఇవ్వడానికి గట్టి ప్లానింగ్‌తో ముందుకు సాగుతున్నాడు. హీరోగా పరిచయమైన తొలి సినిమాతోనే పెద్ద విజయాన్ని అందుకున్న రామ్‌కి యువతలో ప్రత్యేక అభిమానగణం ఏర్పడింది. అయితే ఇటీవలి కాలంలో విమర్శకుల ప్రశంసలు వచ్చినా ఆశించిన స్థాయి వసూళ్లు రాకపోవడంతో సరైన బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి ఏర్పడింది. తాజాగా విడుదలైన చిత్రం మంచి స్పందన తెచ్చుకున్నప్పటికీ కమర్షియల్‌గా భారీ విజయం నమోదు చేయలేకపోయింది. దీంతో ఇకపై మరింత జాగ్రత్తగా అడుగులు వేయాలని రామ్ నిర్ణయించుకున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.ఇంకా ఆసక్తికరమైన విషయం ఏంటంటే, పెద్ద బ్యానర్ సినిమా ప్రారంభానికి ముందే ఈ కొత్త దర్శకుడి సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లాలన్న ఆలోచనలో రామ్ ఉన్నాడట. ఆ సినిమా మొదలైన కొద్ది రోజుల్లోనే మరో ప్రాజెక్ట్‌ను కూడా ప్రారంభించి, రెండు సినిమాలను ప్యారలల్‌గా షూట్ చేయాలన్న వ్యూహంతో ముందుకు సాగుతున్నారని ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. ఒకవైపు అగ్ర నిర్మాణ సంస్థతో భారీ సినిమా చేస్తూనే, మరోవైపు కొత్త ప్రతిభకు అవకాశం ఇవ్వడం ద్వారా తన కెరీర్‌కు కొత్త దిశ ఇవ్వాలన్న ఆలోచనతో రామ్ ఉన్నట్లు తెలుస్తోంది.మాస్ యాక్షన్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో రూపొందనున్న ఈ రెండు సినిమాలు రామ్ కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌పైకి తీసుకువస్తాయని అభిమానులు గట్టి నమ్మకంతో ఉన్నారు. సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న రామ్ ఈసారి పక్కా ప్రణాళికతో ఇండస్ట్రీలో తన స్థానం మరింత బలపర్చుకునేందుకు సిద్ధమవుతున్నాడని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## హిట్ కోసం విజయ్ దేవరకొండ ప్రయత్నాలు..



**హైదరాబాద్** యూత్‌లో ప్రత్యేక అభిమాన గణాన్ని సంపాదించుకున్న రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కెరీర్‌లో మరో కీలక మలుపు రాబోతోంది. గత కొంతకాలంగా సరైన వాణిజ్య విజయం కోసం ఎదురుచూస్తున్న ఆయన, ఇప్పుడు కథల ఎంపికలో మరింత జాగ్రత్తలు తీసుకుంటూ కొత్త వ్యూహంతో ముందుకెళ్తున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల విడుదలైన చిత్రం ఆశించిన స్థాయిలో ఫలితాన్ని ఇవ్వకపోవడంతో, ఇకపై ప్రతి ప్రాజెక్ట్ విషయంలో బలమైన కథ, కొత్తతనం ఉండేలా చూసుకుంటున్నారట. ఈ క్రమంలో దర్శకుడు రవికిరణ్ కోలా తెరకెక్కిస్తున్న 'రౌడీ జనార్దన్' చిత్రం ప్రత్యేకంగా నిలుస్తోంది. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ పీరియాడిక్ యాక్షన్ కథ విజయ్ కెరీర్‌లో భిన్నమైన ప్రయత్నంగా భావిస్తున్నారు. టైటిల్ ప్రకటన వీడియోలో కనిపించిన మాస్ అంశాలు, పల్లెటూరి వాతావరణం సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచాయి. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. కథకు తగ్గట్లుగా సాంకేతిక విభాగాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు సమాచారం. హీరోయిన్‌గా కీర్తి సురేష్ ఎంపిక కావడం సినిమాకు మరింత బలం చేకూర్చింది. ఇక నటీనటుల ఎంపికలో దర్శకుడు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. కథలో భావోద్వేగాలకు కీలకమైన పాత్రల కోసం అనుభవజ్ఞులైన సీనియర్ నటులను తీసుకుంటున్నారని టాక్. సీనియర్ నటి శోభన ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారన్న వార్త సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. అలాగే సీనియర్ హీరో రాజశేఖర్ కూడా ప్రత్యేక పాత్రలో నటించే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. భారీ తారాగణం, గ్రామీణ శైలిలో సాగే యాక్షన్ కథ, పీరియాడిక్ టచ్ అన్నీ కలిసి ఈ సినిమా విజయ్ దేవరకొండకు మాస్ స్థాయిలో తిరిగి బలమైన విజయం అందిస్తుందన్న నమ్మకంతో అభిమానులు ఎదురుచూస్తున్నారు.

## వరల్డ్‌కప్ బరిలో స్కాట్లాండ్, ఐర్లాండ్..




**లండన్** మహిళల టీ ఇరవై ప్రపంచకప్‌కు అర్హత సాధించిన జట్లు ఖరారయ్యాయి. క్వాలిఫయర్స్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన స్కాట్లాండ్, ఐర్లాండ్ జట్లు మెగా టోర్నీలో చోటు దక్కించుకున్నాయి. సూపర్ సిక్స్ మ్యాచ్‌లో యునైటెడ్ స్టేట్స్ జట్టును ఓడించిన స్కాట్లాండ్ కీలక పాయింట్లు సాధించి చివరి బెర్తును సొంతం చేసుకుంది. మరోవైపు థాయ్‌లాండ్‌పై ఘన విజయం సాధించిన ఐర్లాండ్ కూడా ప్రపంచకప్ బరిలోకి అడుగుపెట్టింది. ఈ ఏడాది జూన్ నుంచి జూలై మధ్య ఇంగ్లండ్, వేల్స్ వేదికగా మహిళల టీ ఇరవై ప్రపంచకప్ జరగనుంది. మొత్తం పన్నెండు జట్లు ఈసారి టైటిల్ కోసం పోటీపడనున్నాయి. గత సీజన్‌లో టాప్‌లో నిలిచిన ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్లు నేరుగా అర్హత సాధించాయి. ర్యాంకింగ్స్ ఆధారంగా శ్రీలంక, పాకిస్థాన్ జట్లు బెర్తులు దక్కించుకోగా, గ్లోబల్ క్వాలిఫయర్స్ ద్వారా బంగ్లాదేశ్, ఐర్లాండ్, నమీబియా, స్కాట్లాండ్ జట్లు ప్రపంచకప్‌కు ఎంపికయ్యాయి. క్వాలిఫయర్స్‌లో స్కాట్లాండ్ జట్టు బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ సమన్వయంగా ఆడింది. డార్సీ కార్టర్ అర్ధశతకంతో జట్టు పెద్ద స్కోర్ సాధించగా, బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ప్రత్యర్థిని తక్కువ స్కోర్‌కే కట్టడి చేశారు. మరో మ్యాచ్‌లో ఐర్లాండ్ బౌలర్లు చెలరేగి థాయ్‌లాండ్‌ను స్వల్ప స్కోర్‌కే ఆలౌట్ చేసి బెర్తును ఖరారు చేసుకున్నారు. మహిళల టీ ఇరవై ప్రపంచకప్‌కు అర్హత సాధించిన జట్లు ఇవే  ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఐర్లాండ్, నమీబియా, స్కాట్లాండ్.

## ఆసియా కప్ హీరో తిరిగొచ్చాడు బెంచ్‌పై కూర్చోబోయేది ఎవరు?




**ముంబై** ప్రపంచకప్ సన్నాహక మ్యాచ్‌లకు సిద్ధమవుతున్న భారత జట్టుకు మరో శుభవార్త అందింది. సర్జరీ కారణంగా న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌కు దూరమైన యువ ఆటగాడు తిలక్ వర్మ మళ్లీ జట్టుతో కలవడానికి గ్రీన్ సిగ్నల్ పొందాడు. నెలకు పైగా క్రికెట్‌కు దూరంగా ఉన్న తిలక్ పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించడంతో ప్రపంచకప్ వామప్ మ్యాచ్‌ల్లో ఆడేందుకు అనుమతి లభించింది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసిన అనంతరం వైద్య బృందం క్లియరెన్స్ ఇచ్చింది. విజయ్ హజారే ట్రోఫీలో గాయపడిన తిలక్‌కు టెస్టిక్యులార్ సర్జరీ చేయగా, వైద్యుల సూచన మేరకు విశ్రాంతి ఇచ్చారు. చిన్న ఆపరేషన్ అయినప్పటికీ పూర్తిగా కోలుకునే వరకు జాగ్రత్తలు తీసుకోవడంతో న్యూజిలాండ్ టీ20 సిరీస్‌కు అతడిని ఎంపిక చేయలేదు. ప్రస్తుతం పూర్తిగా కోలుకున్న తిలక్ ముంబైలో జట్టుతో చేరనున్నాడు. ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగా ఫిబ్రవరి 02న డీవై పాటిల్ స్టేడియంలో ఇండియా ఏ జట్టుతో జరిగే మ్యాచ్‌లో బరిలోకి దిగే అవకాశం ఉంది. అలాగే ఫిబ్రవరి 04న దక్షిణాఫ్రికాతో జరిగే వామప్ మ్యాచ్‌లోనూ అతడు ఆడనున్నాడని సమాచారం. తిలక్ వర్మ రాకతో భారత జట్టు కూర్పు ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా మధ్యతరగతి బ్యాటింగ్ విభాగంలో పోటీ పెరిగింది. ఇటీవలి సిరీస్‌లో ఇషాన్ కిషన్, సంజు శాంసన్‌లకు అవకాశాలు లభించాయి. ఇప్పుడు తిలక్ అందుబాటులోకి రావడంతో ఈ ఇద్దరిలో ఒకరు బెంచ్‌కే పరిమితం కావాల్సి వచ్చే పరిస్థితి ఏర్పడింది. ఎవరు తుది జట్టులో చోటు దక్కించుకుంటారన్నది సెలెక్టర్లకు పెద్ద సవాలుగా మారింది. ఆసియా కప్‌లో కీలక ఇన్నింగ్స్‌లతో జట్టును గెలిపించిన తిలక్ అనుభవం దృష్ట్యా అతడికి ప్రాధాన్యం దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com